జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్

4x5. Rs. 13,000/- p.m.

8x10. Rs. 24,000/- p.m.

12x10. Rs. 36,000/- p.m.

5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.

Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.

Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 107 విశాఖపట్నం ఆదివారం 10 డిసెంబరు 2023 8 పేజీలు వెల : 5.00

## పంట నష్టపోయిన రైతులకు..

# రూ. 2500 సాయం..

### ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి



అమరావతి: భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఏపీ సీఎం జగన్ అన్నారు. బాధితులకు రేషన్‌తో పాటు నగదు సాయం కూడా అందిస్తామని అన్నారు. విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని ప్రజలను కోరారు. తుపాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో ఏపీ సీఎం జగన్ పర్యటించారు. తిరుపతి, బాపట్ల జిల్లాల్లో పర్యటించిన ఏపీ ముఖ్యమంత్రి.. తుపాను వల్ల నష్టపోయిన వారిని ఆదుకుంటామని అన్నారు. ఆయా ప్రాంతాల్లో వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి రూ.2,500 ఇస్తారని వెల్లడించారు. పంట నష్టపోయిన వారు బాధపడాల్సిన పనిలేదని, ప్రతి రైతును ఆదుకుంటామని చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు సరఫరా చేస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలు మరో వారం రోజుల్లో మొదలవుతాయని.. వీటిని జిల్లా కలెక్టర్లు దగ్గరుండి పర్యవేక్షిస్తారని అన్నారు. తుపాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు అధికారులు, సిబ్బంది తీవ్రంగా శ్రమించారని సీఎం జగన్ అన్నారు. వీలైనంత వేగంగా విద్యుత్ సరఫరా సజావుగా జరిగేలా చూసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. తిరుపతి జిల్లాతో పాటు బాపట్ల జిల్లాలోనూ పంట నష్టపోయిన రైతులను సీఎం జగన్ పరామర్శించారు. రోడ్లను బాగు చేసే కార్యక్రమాలు కూడా చేవడతామని సీఎం జగన్ తెలిపారు. విపక్షాలు చేసే ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని సీఎం జగన్ సూచించారు.

## ఆరు నెలల్లో 7.7 శాతం చేరుకోకున్న భారత్ జిడిపి : మోడీ



న్యూఢిల్లీ : భారతదేశ జిడిపి వృద్ధిరేటు 7.7 శాతానికి చేరువయ్యే అవకాశముందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన 'ఇన్ఫినిటీ ఫోరమ్ 2.0' సదస్సులో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో భారత్ జిడిపి వృద్ధి రేటు 7.7కి చేరువయ్యే అవకాశం ఉంది. నేడు ప్రపంచం మొత్తం భారత్‌పైనే ఆశలు పెట్టుకుంది. ఈ ఆర్థిక వృద్ధి గత పది సంవత్సరాల్లో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ప్రతిబింబం. భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫిన్‌టెక్ మార్కెట్‌లలో ఒకటి. జిఐఎఫ్‌టి ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్ఎస్‌సి) దాని కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.' అని అన్నారు. ఇక ఈ సదస్సునుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 'గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్ (జిఐఎఫ్‌టి) సిటీని కొత్త యుగం ప్రపంచ ఆర్థిక, సాంకేతిక సేవల ప్రపంచ నాడీ కేంద్రంగా మార్చాలని తమ ప్రభుత్వం కోరుకుంటుందని ఆయన అన్నారు. అలాగే గ్రీన్ క్రెడిట్స్ కోసం మార్కెట్ మెకానిజంను అభివృద్ధి చేయడంపై తమ ఆలోచనలను పంచుకోవాలని ఆయన నిపుణులను కోరారు.

## డిసెంబర్ చివరి వారంలో విజయవాడలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ భారీ బహిరంగసభ...




విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి) : అణగారిన వర్గాలకు రాజ్యాధికారం అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన ఆల్ తెలుగు ప్రజా పార్టీ విజయవాడ వేదికగా భారీ బహిరంగ సభను డిసెంబరు 27 నుంచి 30వ తేదీ మధ్యకాలంలో ప్రజలకు అంకితం చేయటానికి సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆల్ తెలుగు ప్రజా పార్టీ(ఎ టి పి పి) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు. శనివారం విజయవాడ, సూర్యారావుపేట పార్టీ ఆఫీసు లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో పార్టీ రాష్ట్ర కన్వీనర్ నమ్మి అప్పారావు, కె రవి కుమార్ డాక్టర్ కందుల చందు లతో పాటు పార్టీ వివిధ విభాగాల ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్ మాట్లాడుతూ డిసెంబర్ చివరి వారంలో నిర్వహించనున్న ఈ సభకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 కార్ల తో, సాంస్కృతిక బృందాలతో ర్యాలీని నిర్వహించి విజయవాడ ప్రాంతంలో సభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ వివిధ సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, పార్టీ కార్యకర్తలు తమ తమ వాహనాలలో బంధుమిత్రులతో, సాంస్కృతిక బృందాలతో పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.



## కాంగ్రెస్ అవినీతికి కేరాఫ్ అడ్రస్..

### ప్రజలు తగిన బుద్ది చెబుతారని హెచ్చరిక

అమరావతి: కాంగ్రెస్ పార్టీ అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి విమర్శించారు. బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో వందల కోట్ల అవినీతికి ప్రజా ప్రతినిధులే పాల్పడుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహూపై ఆదాయపు పన్ను శాఖ దాడులు చేస్తే రూ. 200 కోట్ల నగదు అధికారికంగా లెక్క తేల్చారని ఆమె గుర్తు చేశారు. (మిగతా 2లో..)

## కంటకాపల్లి రైల్వే ప్రమాదం మానవ తప్పిదమే

### కేంద్రమంత్రి అశ్వనీ వైష్టవ్



సింహచలం ..: కంటకాపల్లి రైల్వే ప్రమాదం మానవ తప్పిదమేనని రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ వెల్లడించారు.. సింహాచలం రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం ప్రారంభించారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో రూ.20 కోట్లతో రైల్వే శాఖ సింహాచలం స్టేషన్ అభివృద్ధి పనులను చేపట్టింది. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ విజయనగరం జిల్లా కంటకాపల్లి రైల్వే ప్రమాదం మానవ తప్పిదం వల్లే జరిగిందన్నారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోందని చెప్పారు. 'త్వరలో మరిన్ని వందే భారత్ రైళ్ళు పట్టాలెక్కనున్నాయి. వారానికి ఒక వందే భారత్ రైలు నిర్మాణం జరుగుతోంది. రైల్వేలను రాజకీయాలతో ముడిపెట్టి చూడొద్దు. ఏపీలో రైల్వేల అభివృద్ధి కోసం 8వేల 406కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. భూ కేటాయింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. దేశంలో 5జీ మొబైల్ సర్వీసుల విస్తరణ చాలా వేగంగా జరుగుతోంది. దీపావళి నాటికి బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు అందుబాటులోకి వస్తాయి. నాలుగువేల నూతన సెల్ ఫోన్ టవర్లు ఏర్పాటవుతున్నాయి. ఇందులో ఎక్కువ ఉత్తరాంధ్రలోనే నిర్మాణం జరుగుతున్నాయి'అని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

## ఆయూష్మాన్ కార్డు ద్వారా 5 లక్షల వరకు కేంద్రం సాయం



విజయనగరం: ఆయూష్మాన్ కార్డు ద్వారా అయిదు లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం సాయం అందిస్తుందని రైల్వే శాఖ మంత్రి అశ్వనీవైష్ణవ్ తెలిపారు. శనివారం నాడు వేపాడ మండలం వీలుపర్తిలో వికసిత భారత్ సంకల్ప యాత్రలో మంత్రి అశ్వనీవైష్ణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అశ్వనీవైష్ణవ్ మాట్లాడుతూ... (మిగతా 2లో..)

## ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ : రక్షణమంత్రి రాజ్‌నాథ్




ఢిల్లీ: కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫిక్కీ 96వ ఏజీఎంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దేశ ఆర్థికాభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉందని.. కాబట్టి భారత్ ఆర్థిక ప్రగతి ఇతర దేశాల ఆర్థిక ప్రగతిపై సైతం ప్రభావం చూపడం సహజమేనన్నారు. భారతదేశాన్ని నేటి కాలంలో గ్రోత్ ఇంజిన్ అని పిలవడానికి ఇదే కారణమన్నారు. నేడు ప్రపంచంలోని ఐదు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ ఒకటిగా ఉందన్నారు. 2027 నాటికి ఎంతోమంది నిపుణులు తొలి మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉంటామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. చైనా అభివృద్ధి వేగం తగ్గుతుందని, భారత్ అభివృద్ధి వేగం పుంజుకోనుందని నివేదిక పేర్కొంది. అంతకుముందు, ఫిక్కీ ఏజీఎంను ఉద్దేశించి కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. 2047 నాటికి భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వం, పరిశ్రమలు సమిష్టిగా ఇందుకోసం ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికే ప్రపంచంలోని ఐదు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో భారత్ చేరిందని.. దేశంలో 600 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయన్నారు. ఇన్వెస్టర్లు భారత్‌కు తరలిరావడం మన ఆర్థిక వ్యవస్థపై విశ్వాసం పెరిగిందని తెలియజేస్తుందన్నారు. విదేశీ బ్యాంకర్లు భారతీయ కరెన్సీని ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైనదిగా పేర్కొంటున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు.

INVESTORS AMONGST MEMBERS
SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

(Redd . No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

PAY BACK TO SOCIETY
SNEHA CLUB

SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS

డిసెంబర్ 6న
బాబా సాహెబ్ అంబేడ్కర్
వర్ధంతి జ్ఞాపకార్థం

మీ డిపాజిట్ పై 13% వడ్డీ ఇవ్వబడును.

ఈ సువర్ణావకాశం
డిసెంబర్ 31 వరకు
డిపాజిట్ చేసిన వారికి మాత్రమే

ఆంధ్రప్రదేశ్ - విశాఖపట్నం : 0891-2791205, 9246663046, 7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ- హైదరాబాద్: 040-29299989,7660027682 పొన్నూరు: 9618444604

ఆంధ్రప్రదేశ్ డోర్ నెం. 50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం- 530016
తెలంగాణ: డోర్. నెం. 6-29-3, మూడవ అంతస్తు, దేలత్ ప్లాజా, లక్డీకపూల్. హైదరాబాద్ -500004
E-mail:snehamacsltd@gmail.com

## నిష్పక్షపాతంగా నష్టపరిహారం అంచనా వేయాలి: చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ్

**ఆయా గ్రామాలలో ముంపుకు గురైన వంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే బలరామ్**



చీరాల, డిసెంబర్ 09, ప్రజాపాలన : రైతులకు అందజేసే నష్టపరిహారం అంచనాలలో, పార్టీలకతీతంగా అధికారులు నిష్పక్షపాతంగా,నివేదిక తయారు చేయాలని, చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి అన్నారు. చీరాల మండలంలోని బోయినవారిపాలెం, దేవినూతల, కావూరివారిపాలెం, గవినివారిపాలెం, పిట్టువారిపాలెం, బుర్లవారిపాలెం, తోటవారిపాలెం గ్రామాలలో, మిచౌంగ్ తుఫాను కారణంగా, వరద ముంపుకు గురైన వరి, మినుము, మొక్క జొన్న తదితర పంట పొలాలను ఎమ్మెల్యే బలరామ్ పరిశీలించారు. పంట నష్టపరిహారం అంచనాల ను వేసి, యుద్ధ ప్రాతిపదికన నివేదికను అందజేయాలని, అధికారులకు ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైసిపి చీరాల మండలపార్టీ అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, పి.ఎ.సి.ఎస్.అధ్యక్షు లు బోయిన కేశవులు, బిట్రా శ్రీనివాసరావు, పృథ్వి ధనుంజయ, చప్పిడి రామచంద్రరావు, టి ఐ సి జనరల్ సెక్రెటరీ కోటి రవి, యర్రాకుల శ్రీను, కావూరి యదలారెడ్డి, పిట్టు నాగిరెడ్డి, పాలిబోయిన పెద్ద అంకిరెడ్డి, దరబడి సురేష్, గవిని సాంబయ్య, గవిని ప్రసాద్, గవిని కోటేశ్వర రావు, బుర్ల మురళీకృష్ణ, పిట్టు పోలయ్య, బుర్ల చిన్న వెంకటేశ్వర్లు, బుర్ల సాంబశివరావు, దేవరపల్లి అబ్రహం, బొంతగొర్ల రాధాకృష్ణ, మల్లార పు ఏసురత్నం, నాదెండ్ల కోటేశ్వరరావు, బక్కా అద్దంకి రెడ్డి, ముచ్చు దేవేంద్ర, అగ్రికల్చర్ ఏడి ఎఫ్రాయిమ్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన నేవీ విన్యాసాలు

విశాఖపట్నం :సాగర జలాల్లో యుద్ధ నౌకల కవాతు.. గగన తలంలో హెలికాప్టర్ల పహారా.. శత్రు మూకలపై నేవీ కమాండోల కదన దూకుడు.. రివ్వున దూసుకొచ్చిన మిసైల్స్.. దానితో పోటీ పడేటట్లుగా మెరుపు వేగంతో వెళ్లిన యుద్ధ విమానాలు.. గాల్లో చక్కర్లు కొట్టిన హెలికాప్టర్లు.. మొత్తంగా.. ఆర్కే బీచ్.. రణరంగాన్ని తలపించింది. ఒళ్లు గగుర్పొడిచేలా నిర్వహించిన నేవీ విన్యాసాలా రిహార్సల్.. యుద్ధ వాతావరణాన్ని మించిపోయేలా చేసింది. ఉవ్వెత్తున ఎగిసిపడిన జనసంద్రం నడుమ ఉద్వేగాన్ని, ఉత్సాహాన్ని.. నింపిన నౌకాదళ విన్యాసాలలో సాగర తీరం సంభ్రమాశ్చర్యాలకు కేంద్రంగా మారింది. ఖీని బీచ్ లో నిర్వహించిన తుది రిహార్సల్స్.. గంటన్నర సేపు అలరించాయి. అంతకు మందు నేవీ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నేవీ బ్యాండ్తో సైలర్స్ అదరగొట్టారు. ఆర్కే బీచ్ ఆవరణలో ఏర్పాటు చేసిన నేవీ తాత్కాలిక కంట్రోల్ రూమ్ నుంచి అధికారులు విన్యాసాలను పర్యవేక్షించారు. 10న జరిగే నేవీడేకు గవర్నర్ అబ్దుల్ నజీర్తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, హాజరుకానున్నారు.

## చేపల వలకు చిక్కిన మిస్సైల్

బాపట్ల : బాపట్ల జిల్లా వేటపాలెం మత్స్యకారుల వలకు ఓ మిస్సైల్ వింత వస్తువు దొరికింది. మండలం లోని పొట్టిసుబ్బయ్యపాలెం గ్రామం సమీపంలో వేటకు వెళ్ళిన మత్స్యకారుల వలకు ఎర్ ఫోర్స్ కు సంబంధించిన ఓ మిస్సైల్ దొరికింది. దానిని బోటులో ఒడ్డుకు తీసుకువచ్చి మెరైన్ పోలీసులకు అప్పగించారు. అది బాపట్ల సూర్యలంక లోని ఎయిర్ ఫోర్స్ వారికి సంబంధించిందిగా పోలీసులు గుర్తించారు. సూర్యలంక లో గత కొన్ని రోజులుగా వాయు కాల్పులపై డిఫెన్స్ వారి శిక్షణ జరుగుతుంది. మిస్సైల్ ను స్వాధీనం చేసుకున్న మెరైన్ పోలీసులు దానిని సూర్యలంక డిఫెన్స్ అధికారులకు అప్పగించారు.

## కాంగ్రెస్ అవినీతికి కేరాఫ్ అడ్రస్..

(మొదటి పేజీ తరువాయి)

అయితే లెక్క తేల్చాల్సిన నగదు ఇంకా ఉందని అధికారులు చెబుతున్న తీరు పరిశీలిస్తే కాంగ్రెస్ ఎంపీల అవినీతి ఎంత అన్నది తేలుతోందన్నారు. నాటు సారాతో ఈ సొమ్ము సంపాదించి నట్లుగా తెలుస్తోందని, ఇదంతా నల్లధనమే అన్నవిషయం ప్రజలకు అర్థం అవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛత్తీస్ఘడ్, ఒరిస్సా, జార్ఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ధీరజ్ సాహూ కుటుంబ సభ్యులపై జరుగుతున్న దాడుల్లో లెక్కకు మించిన నల్లధనం వెలుగు చూ స్తోందన్నారు. కూటమి నాయకుడు మల్లిఖార్జున ఖర్గే బీజేపీని ఓడించడం కోసమే కూటమి అంటున్నారు. అయితే కూటమిలో ఉన్న అన్ని పార్టీలు అవినీతిలో కూరుకుపోయి ఉన్నాయని పురందేశ్వరి ఆరోపించారు. బెంగుళూరులో ఒక కాంగ్రెస్ నేత ఇంటిపై దాడులు జరిగితే రూ. 42 కోట్ల నగదును అధికారులు గుర్తించారని ఆమె చెప్పారు. పశ్చిం బెంగాల్ లోని చటర్జీ అనే మంత్రి ఇంట్లో రూ.50 కోట్ల నగదు దొరికిందని, ఉత్తర ప్రదేశ్ లో పీయూష్ జైన్ ఇంట్లో రూ.200 కోట్లు లభ్యం అయిన సంఘటన చూశామని, ఇటువంటి అవినీతి పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పురందేశ్వరి హెచ్చరించారు.

## ఆయూష్మాన్ కార్డు ద్వారా 5 లక్షల వరకు కేంద్రం సాయం

(మొదటి పేజీ తరువాయి)

“ఒక్కప్పుడు కొళాయి ద్వారా నీరు కావాలంటే విశాఖపట్నం లాంటి నగరాలు వెళ్లేవారు. ఇప్పుడు ప్రతి ఇంటికీ కొళాయిలను అందించే విధంగా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుంది. కొత్తవలస స్టేషను వరల్డ్ క్లాస్ రైల్వేస్టేషన్గా తీర్చు దిద్దుతాం. కేకే లైన్ని డౌబుల్ లైన్గా మార్చబోతున్నాం. దీంతో మరిన్ని రైళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. కాశీకి వెళ్లే రైలు ఎస్ కోట మీదుగా వెళ్లనుంది. విశాఖ బెనారస్ రైళ్ల ఫ్రీక్వెన్సీ పెంచనున్నాం” అని మంత్రి అశ్వనీవైష్ణవ్ తెలిపారు.

# నరేంద్ర వర్మ ఉంటే.. చంద్రబాబు ఉన్నట్లే..

**స్పష్టం చేసిన టిడిపి అధినేత మాజీ సీఎం చంద్రబాబు**

**అన్నదాతకు అండగా నిలిచి భరోసా కల్పించిన చంద్రన్న**

**నీట మునిగిన పొలాలను పరిశీలించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు**

**చంద్రబాబు నాయుడును చూసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు**

బాపట్ల, డిసెంబర్ 09, ప్రజా పాలన : నరేంద్ర వర్మను నమ్మం డి..,అత్యధిక మెజార్టీతో గెలి పించండి.., భవిష్యత్తులో ఎటు వంటి ఇబ్బందులు లేకుండా చూసుకోగలిగిన ఉత్సాహవం తుడు నరేంద్రవర్మ, ఒక్క ముక్క లో చెప్పాలంటే.., నరేంద్ర వర్మ ఉంటే చంద్రబాబు ఉన్నట్లే. నేను ప్రజల కోసం ఎంత తపన పడతానో, అదే తపన నరేంద్ర వర్మలో కనిపిస్తుందని,బాపట్ల నియోజకవర్గ పరిధిలో ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారికి అండగా నిలబడగలిగేది నరేంద్ర వర్మ ఒక్కరే. అని, తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ సీఎం చంద్రబాబు నాయుడు బాపట్ల పర్యటనలో స్పష్టం చేశారు. మిచౌంగ్ తుఫాన్ తో బాపట్ల పార్లమెంట్ పరిధిలో, అపార నష్టంతో కన్నీరు మున్నీరు అవుతున్న, అన్నదాతలకు అండగా నిలిచేందుకు వారికి ధైర్యం కల్పించేందుకు, తెలుగు దేశంపార్టీ అధినేత, మాజీ ము ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బాపట్ల నియోజకవర్గం పరిధిలో, తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో, మాజీ సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం లభించింది. కనీవిని ఎరుగని రీతిలో ఇసుక వేస్తే రాలనంత జనం చంద్రబా బును చూసేందుకు తరలివ చ్చారు. అనంతరం నియోజక వర్గంలో పలు ప్రాంతాల్లో పర్య టించి, పంటలను పరిశీలించి రైతు లను ఓదార్చారు. ఈ సంద ర్భంగా మాజీ సీఎం చంద్ర బాబు మాట్లాడుతూ, ఉల్లిగడ్డ కు , ఆలుగడ్డకు తేడా తెలియ ని సీఎం జగన్ కు రైతుల కష్టా లు ఎలా తెలుస్తాయన్నారు. ప్రకృతి వైపరీత్యానికి, ప్రభుత్వ తప్పిదం తోడవడం వల్ల, రైతు కు అపార నష్టం జరిగిందన్నా రు. ఎకరానికి రు.50,000 నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకపోతే మూడు నెలల్లో, తా ము అధికారంలోకి వచ్చాక ఆ పరిహారాన్ని అందజేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.








మంగళ హారతులు, జన జాతర, పంటలను పరిశీ లిస్తున్న చంద్రబాబు, ప్రజల ఇబ్బందులు అడిగి తెలుసుకుంటున్న చంద్రబాబు

## ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని అది చేయడమే ప్రజా ప్రతినిధులుగా మన బాధ్యత: ఎంపీ కేశినేని నాని.



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్ వద్ద మైలవరం నియోజకవర్గంలోని 12 గ్రామాలకు మంచినీటి ట్యాంకర్లను ఎంపీ కేశినేని నాని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ తుఫాను సందర్భంగా ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని తరువాత కూడా తుఫాను బాధితులు, నష్టపోయిన రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని ఆదుకోవడంలో విఫలమైన జగన్ మోహన్ రెడ్డికి ప్రభుత్వంలో కొనసాగే అర్హత లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని అది చేయడమే ప్రజా ప్రతినిధులుగా మన బాధ్యత అన్న ఎన్టీఆర్, చంద్రబాబు నేర్పించిన బాటలో ప్రజాప్రతినిధులుగా ముందుకు వెళ్తున్నాం. నిరంతరం ఈ ప్రాంతం కోసం, ఈ ప్రాంత ప్రజల కోసం పనిచేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నా. విజయవాడ పార్లమెంటు పరిధిలో మంచినీటి ఎద్దడి ఉండడంతో ప్రతి గ్రామానికి వాటర్ ట్యాంక్ ను ఇచ్చే బాధ్యతను తీసుకున్నా చంద్రబాబు నాయుడు ని అక్రమ కేసులో ఇరికించి అరెస్టు చేయడం వల్ల కొన్నాళ్లపాటు ట్యాంకర్ లు విడుదల చేయడం ఆపాము ఇప్పటికే 120 గ్రామాల వరకు వాటర్ ట్యాంకర్లు అందించాం ఫిబ్రవరి కి నీటి ఎద్దడి మొదలవుతుంది కాబట్టి మిగిలిన 160 గ్రామాలకు కూడా జనవరిలోగా టాంకర్లు అందిస్తాంఅన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో వాటర్ ట్యాంకర్ లు, ఓవర్ హెడ్ ట్యాంకులకు 13 కోట్లు కేటాయించి ఈ కార్యక్రమాలు చేపడుతున్నాంఇటువంటి మంచి కార్యక్రమాలు చేసే అవకాశం విజయవాడ ప్రజలు, నారా చంద్రబాబునాయుడు , తెలుగుదేశం పార్టీ నాకు ఇచ్చారుమైలవరం నియోజకవర్గం లోని మద్దులపర్వ, అన్నెరావుపేట, రెడ్డిగూడెం, కూనపరాజుపర్వ, రంగాపురం, మైలవరం, పొందుగుల, పుల్లూరు, కె.తాడేపల్లి, జక్కంపూడి, గొల్లపూడి, రాయనపాడు గ్రామాల ప్రజల త్రాగునీటి అవసరార్థం వాటర్ ట్యాంకర్లు అందజేతమిచౌంగ్ తుఫాను మన రాష్ట్ర రైతాంగ జీవితాలను అతలాకుతలం చేసిందివరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, అరటి, బొప్పాయి, మామిడి సహా అన్ని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయిలక్షలాది ఎకరాల్లో పంట నాశనమయింది. విజయవాడ పార్లమెంట్ పరిధిలో మైలవరం, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో వేల ఎకరాలలో పంట దెబ్బతిందివరి రైతు ఎకరానికి రూ.40,000/- వరకు నష్టపోయాడురైతులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం విఫలమయ్యిందితుఫాను దృష్ట్యా అప్రమత్తం చేయడం ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడంలో వైసీపీప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందిహుద్ హుద్, తిత్లి తుఫానుల సమయంలో జనజీవనం సాధారణ స్థితికి వచ్చేవరకు చంద్రబాబు నాయుడు ప్రజల మధ్య ఉండి రాత్రి బస్సులో బస చేసి వారికి ధైర్యం కల్పించారు .బాపట్ల వద్ద మిచౌంగ్ తుఫాను తీరం దాటుతోందని తెలిసినా.. నిర్లక్ష్యంగా రైతులను, ప్రజలను గాలికి వదిలేసిన జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తులు ప్రభుత్వంలో ఉండటానికి అనర్హులుకేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి రాష్ట్రంలో రైతుల పరిస్థితిని జరిగిన నష్టాన్ని వివరించానురాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని కాబట్టి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకొని రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని కోరితే ఆయన సానుకూలంగా స్పందించారుప్రజలను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం విఫలమైనందున తక్షణ సాయం కింద ఐదు వేల కోట్లు ఇవ్వాలని ఎంపీ గల్లా జయదేవ్ పార్లమెంట్ లో డిమాండ్ చేశారుఅసలే కరువుతో అల్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ లో ఈ తుఫాను వల్ల భారీగా నష్టపోయిన వారిని ఆదుకోవాలని ఎంపీ రామ్మోహన్ నాయుడు సైతం కోరారురైతులు, పేద ప్రజల పట్ల ఎప్పుడు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు సానుకూలంగా ఉండి వారి తరుపున పోరాటం చేస్తుందిబాధితులను రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైనా తెలుగుదేశం పార్టీ తరఫున ఢిల్లీ నుంచి గల్లి వరకు పోరాటం చేసి వారిని ఆదుకుంటాంఈ ప్రభుత్వం సహాయం చేయకపోయినా నాలుగు నెలల్లో తెలుగుదేశం పార్టీ వచ్చాక ఆదుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా),ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునయ్య, డిప్యూటీ మేయర్ గోగుల రమణ, రాష్ట్ర తెలుగు రైతు నాయకులు రాయల లీలా ప్రసాద్, రంగాపురం అశోక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దొండపాటి రాము,టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు రెంటపల్లి శ్యామ్, మైలవరం మండల ప్రధాన కార్యదర్శి చల్లా సుబ్బారావు, రాజగోపాల్, మొద్దులపర్వ రాఘవులు, అన్నెరావుపేట రమేష్.రెడ్డిగూడెం మండలం తెలుగు యువత మాజీ అధ్యక్షులు పాలంకి సురేష్ రెడ్డి, తొర్లికొండ వెంకటరమణ, బండారు కొండా, పూల వెంకటేశ్వరావు, నాగుల రవి, ఐ టి డి పి జిల్లా అధ్యక్షుడు అద్దేపల్లి శివ,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మహిళ సోనియా గాంధీ: పీసీసీ కార్యదర్శి కలికిరి నారాయణ స్వామి

పాకాల: ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మహిళ గా మూడవ స్థాయిలో పేరుపొందిన వ్యక్తి శ్రీమతి సోనియా గాంధి అని పీసీసీ కార్యదర్శి కలికిరి నారాయణ స్వామి అన్నారు. శనివారం పాకాల లో శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాకాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. అనంతరం నారాయణ స్వామి మాట్లాడుతూ 1946 డిసెంబర్ 9న ఇటలీలో ఆమె జన్మించారని, 2004లో ‘ఫోర్బ్స్ మ్యాగజైన్’ ద్వారా ఆమె ప్రపంచంలోనే మూడవ అత్యంత శక్తివంతమైన మహిళగా ఎంపికైందని, రెండు సంవత్సరాల తరువాత, సోనియా గాంధీ బ్రస్సెల్స్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొంది కొద్దికాలానికే ఆమెకు మద్రాస్ విశ్వవిద్యాలయం (2008) నుండి గౌరవ డాక్టరేట్ లభించిందన్నారు. 2010లో బ్రిటిష్ మ్యాగజైన్ ‘న్యూ స్టేట్స్‌మెన్’ ఆమెను ‘ది వరల్డ్స్ 50 మోస్ట్ ఇన్ఫ్లుయెన్షియల్ ఫిగర్స్ 2010’ కోసం 29వ స్థానంలో పేర్కొందని, సోనియా గాంధీ భర్త మరణం తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాల్సిన పరిస్థితి వచ్చిందని. కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అత్యధిక కాలం పని చేసారని చెప్పారు. అంతటి మోస్ట్ ఇన్ఫ్లుయెన్షియల్ లేడి ని ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగు జాడల్లో నడుస్తు పార్టీ నిముందుకు తీసుకెళ్తామని అన్నారు. శ్రీమతి సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు పొందాలని కోరుకుంటున్నాను అని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పోరుమామిళ్లలో ఘనంగా సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు



పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి:బద్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కమలమ్మ ఇంట ఘనంగా కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ,78 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు,పోరుమామిళ్ల మండలంలో మాజీ శాసన సభ్యురాలు పీఎం కమలమ్మ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాబోవుర రోజుల్లో ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రభాకర్, మరియు పొట్టి పోగు సుదీర్, యువకుల పెద్దలపల్లె సిద్దయ్య, చిన్నప్ప, రవి, వార్డు మెంబర్ బాబు, దాసరపల్లి అనిల్ ,దాసరపల్లి మనీ, తదితరులు పాల్గొన్నారు,

## సీఎం జగన్ ని మరువకండి అంటున్న ఎమ్మెల్యే మేక ప్రతాప్



నూజివీడు, డిసెంబర్ 09, ప్రజాపాలన ప్రతినిధి: ఆపదలో అందరినీ ఆదుకున్న సిఎం జగనన్నను ఎప్పటికీ మరవద్దంటూ ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు పట్టణంలోని ఎనిమిదవ వార్డులో శనివారం రాత్రి గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించి ముద్రించిన పుస్తకాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ మళ్లీ జగన్ ని సీఎం చేయాలని కోరారు. కరోనా వంటి కష్టకాలంలో సైతం ప్రజల యోగక్షేమాలయ లక్ష్యంగా సంక్షేమం అందించిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. వైసిపి పట్టణ అధ్యక్షులు సేలం రాము, మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్ అంజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో సందడి చేసిన అనసూయ అగర్వాల్..



పిఠాపురం, .: పిఠాపురం పట్టణంలోని శనివారం సినీతార అనసూయ అగర్వాల్ సందడి చేశారు. పిఠాపురంలో గల నూతన ఆకృతి వస్త్ర దుకాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆమెతో సెల్ఫీలు దిగేందుకు పలువురు పోటీపడ్డారు. ఆకృతి 12వ వార్షికోత్సవంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా పిఠాపురం పరిసర ప్రజలు మెచ్చే విధంగా, వారికి నచ్చే విధంగా తక్కువ ధరలకే వస్త్రాలను అందించేందుకు ముందుకు వచ్చామని ఆకృతి సభ్యులు మీడియాకు తెలిపారు.

## ఆర్.బి.కె చైర్మన్ రమణారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి



చీరాల, డిసెంబర్ 09, ప్రజాపాలన : ఇటీవల చీరాల బైపాస్‌రోడ్ లో జరిగిన రోడ్డుప్రమాదంలో, తీవ్రగాయాలపాలై చికిత్స పొందుతూ కోలు కుంటున్న,వ్యవసాయ సలహామండలి (ఆర్బికే) చైర్మన్ కావూరి రమణారెడ్డి ని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పరామర్శించారు. చీరాల మండలం కావూరి వారి పాలెంలోని స్వగృహంలో ఉన్న రమణారెడ్డిని, ఎమ్మెల్యే బలరామ్ వైసిపి నేతలతో కలిసి, వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వైసిపి ఇన్చార్జ్ వెంకటేష్‌తో వీడియో కాల్ ద్వారా మాట్లాడించారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామ ని,ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వీడియోకాల్ లో వైసీపీ ఇన్చార్జి వెంకటేష్ లు రమణారెడ్డి కి భరోసా ఇచ్చి, ధైర్యాన్ని నింపారు. ఎమ్మె ల్యే బలరామ్ వెంట, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైసిపి చీరాల మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, కావూరి యదలారెడ్డి, బుర్ల సాంబశివరావు, పృథ్వి ధనుంజయ, బక్కా చిన అద్దంకి రెడ్డి, పిట్టు పోలయ్య, తది తర నాయకులు ఉన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యం: వైసీపీ నేతలు



చీరాల, డిసెంబర్ 09, ప్రజాపాలన : రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ బుర్ల సాంబశివరావు లు అన్నారు. చీరాల మండలం కావూరివారి పాలెం సచివాలయం పరిధిలో నిర్వహించి న, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పార్టీ జెండాను, సంక్షేమపథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించి, అనంతరం కరపత్రా లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ బుర్ల సాంబశివరావు, ఇతర వైసీపీనేతలు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రిగా జగన్ ను, చీరాల నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే గా కరణం వెంకటేష్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి చీరాల మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, జేసీఎస్ మండల ఇంచార్జ్ బుర్ల సాంబశివరావు, జిల్లా కార్యదర్శి బండారు శివ పార్వతి, పి.ఎ.సి.ఎస్.అధ్యక్షులు బోయిన కేశవులు, మాజీ వైస్‌ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, పాలిబోయిన పెద్ద అంకిరెడ్డి, కావూరి యదలా రెడ్డి, బుర్ల మురళీకృష్ణ, పృథ్వి ధనుంజయ, గుంటూరు వెంకట సుబ్బారావు, శీలం వేంకటేశ్వరమ్మ, కోటి రవి, పర్వతనేని శ్రీనివాసరావు, పిట్టు పోలయ్య, షేక్ మస్తాన్, దరబడి సురేష్, భోగిరెడ్డి సుబ్బారెడ్డి, చప్పిడి రామచంద్రరావు, దుడ్డు మార్క్, గవిని కోటేశ్వరరావు, దబ్బకూటి శ్రీనివా సరావు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక భూయాజమాన్య హక్కు చట్టం రద్దు కై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన చీరాలన్యాయవాదులు



చీరాల, డిసెంబర్ 09, ప్రజాపాలన : ప్రజావ్యతిరేక భూయాజమాన్య హక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని, చీరా ల న్యాయవాదులు టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వినతి పత్రం అందజేశారు. ఏపీ ప్రభుత్వం భూ యాజ మాన్య హక్కులను కాలరాస్తూ, అమల్లోకి తెచ్చిన ప్రజా వ్యతిరేక భూ యాజమాన్యహక్కు చట్టాన్ని, రద్దు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని, బాపట్ల జిల్లాలో పర్యటిస్తున్న మాజీ సీఎం చంద్రబాబును, చీరాల న్యాయవాదులు కలిసి, వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రమేష్ బాబు, కె.చంద్రశేఖర్, టి.జె.సాయిబాబు, బి.శ్రీనివాసులు, వి.హరికృష్ణ, పి.బాలసుబ్రహ్మణ్యం, కె.వి. సుబ్రహ్మణ్యం, కె.ఉదయ్ భాస్కర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## వికసిత భారతం అనే కార్యక్రమం ద్వారా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలకు బాధ్యతగా తెలియజేయాలి

**ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు**



బాపట్ల జిల్లా ప్రజపాలన డిసెంబర్ 9బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లవెూతు వారి పాలెం గ్రామ సచివాలయం ఆవరణలో జరిగిన వికసిత భారతం అనే కార్యక్రమంలో పాల్గొని, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ప్రజా రంజకమైన పరిపాలనతో వికసిస్తున్న ఆంధ్రప్రదేశ్ గురించి అదేవిధంగా మోడీ ప్రభుత్వం లో వికసిస్తున్న భారత దేశం గురించి వివరిస్తున్న ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఇటు రాష్ట్రం లో కానీ అటు దేశంలో కానీ జరుగుతున్న మంచి పనులను అభివృద్ధి కార్యక్రమాల ను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి అని తెలియ జేశారు. దేశ అభివృద్ధి కానీ లేక రాష్ట్ర అభివృద్ధి కానీ కోరుకొనే వారు అన్ని సమయాలలో రాజకీయాలు చేయకూడదు అని, కేవలం ఎన్నికల సమయాలలో మాత్రమే రాజకీయాలు ఉండాలి అంతే కాని ఎన్నికల అనంతరం ప్రతి ఒక్కరూ రాష్ట్రాల హితం కోసం తద్వారా దేశ అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరించు కుంటేనే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళి తద్వారా నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలకు న్యాయం చేసిన వాళ్ళం అవుతాం అని తెలియ జేశారు. కార్యక్రమంలో %జుబ్రా=ణ% ఎలీషా బాబు, కర్లపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గోపీనాథ్, సెక్రటరీ పి వెంకటేశ్వరరావు, బీజేపీ నాయకులు మని యాదవ్, భావన్నారాయణ, శ్రీనివాస రెడ్డి, బండ్రెడ్డి శ్రీ హరి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు అండగా కేంద్రం 500 కోట్లు విడుదల: బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల



గుడివాడ : దేశంలో ప్రతి రైతుకి అండగా కేంద్రప్రభుత్వం అండగా నిలించిందని ఇటివల వచ్చిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు అందుకునేందుకు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లకు రూ. 500 కోట్లు ప్రధాని నరేంద్రవెూడి విడుదల చేయాడం అభినందనీయమాని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్ అన్నారు. శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో జిల్లా ప్రవాసామోర్చ కన్వీనర్ సూరే లక్ష్మీగాంధీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో అంగడాలతో కలసి అయన మాట్లాడుతూ దేశంలో ఉన్న 29 రాష్ట్రలలో 13 రాష్ట్రంలో బిజెపి అధికారంలో ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ రావడానికి కేసిఆర్‌పై ఉన్న వేతిరేకత వల్లే కాంగ్రెస్ అధికారంలో వచ్చిందన్నారు. కాంగ్రెస్ ఎంపి సాహు చెందిన కంపెనీలపై ఐటి సోదలలో రూ270 కోట్ల నగదు దోరకడం కాంగ్రెస్ పార్టీ ఏ రితిలో అవినీతిదో అర్థం చేసుకోవలన్నారు. మన రాష్ట్రంలో ఉన్న జగన్‌ప్రభుత్వం జిల్లాలో 70వేల హ్యాక్టర్‌లో పంట నష్టం జరిగిన ఇప్పటికి వరకు నష్ట పరిహారం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్తం 17 తేమ శాతం ఉన్నవాటినే ఆర్‌బికె ద్వార కోనుగోలు చేస్తామాని చెప్పాడం దారుణమన్నారు, కనీసం తేమ 20 శాతం ఉన్న దాన్యాన్ని కోనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్, నందివాడ మండల అధ్యక్షులు శీలం శంకరరావు, రాంప్రసాద్, కొత్త కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే అన్నదాతకు పంట నష్టాన్ని ప్రకటించాలి

**తెదేపా రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు అడపా భరత్ కుమార్ డిమాండ్...**



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 9: మిచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుందో ప్రజలకు తెలియజేయాలని తెదేపా రాష్ట్ర ఉ పాధ్యక్షులు అడపా భరత్ కుమార్ అన్నారు. మిచౌంగ్ తుఫాను వల్ల రైతుల జీవితాలు పెను సంక్షోభంలో ఉంటే అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని భరత్ బాబు అన్నారు. గ్రామాల వారీగా మండలాల వారీగా పంట ఎంతవరకు నష్టపోయిందో ఇప్పటివరకు అధికారులు లెక్కల తేల్చలేదని, తుఫాను వల్ల రైతు నిండా మునిగి ఉంటే అధికారులు మాత్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని భరత్ బాబు తెలిపారు. వడ్డీలకు అప్పులు తెచ్చిన రైతు ఆరుగాలం కష్టించి పండించిన పంట నీటి పాలైయిందని కన్నీరు మున్నీరవుతుంటే ప్రభుత్వం మాత్రం మీనమేషాలు లెక్కిస్తుందని భరత్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎకరాకు 30 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని భరత్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు క్రాఫ్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని, తడిసిన, మొలకెత్తిన గింజలను బేషరతుగా ప్రభుత్వం కొనుగోలు చేయాలని భరత్ బాబు అన్నారు.

## సంక్షేమ పథకాలు అన్ని పల్లెలకు అందాలి

**బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ తొర్లికొండ సీతారామయ్య**



నందిగామ డిసెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధివికసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమం కేతవీరుని పాడు. పల్లగిరి గ్రామాల్లో జరిగింది ఈ కార్యక్రమము. ముఖ్య ఉద్దేశం చివరి లబ్ధిదారుల వరకు సంక్షేమ పథకాలు అనే ఉద్దేశంతో పల్లెలే పట్టుకొమ్మలు అని ప్రధానమం త్రి నరేంద్ర మోడీ సంకల్పించి ప్రతి గ్రామములోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎండిఓ. విద్యాశాఖ. వైద్యశాఖ. అగ్రికల్చర్. ఉపాధి హామీ ఎపిఎం. బ్యాంక్స్. ఉజ్వల టు జీరో గ్యాస్. లబ్ధి దారులకు గ్యాస్ స్టవ్లు. ఆయుష్మాన్ భారత్ కార్డ్స్. ఇ చ్చి వారికి సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామ య్య. మండల అధ్యక్షుడు గంట వెంకట్రావు. ఈ కా ర్యక్రమఇన్చార్జి గుత్తా బాలకృష్ణ. ముక్కపాటి నరసిం హారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## జ్యోతి హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ డి సి గోవింద్ రెడ్డి



బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి :కడప జిల్లా బద్వేల్ లో స్థానిక సిద్ధవటం రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన జ్యోతి హాస్పిటల్ ను ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హాస్పిటల్ ఏర్పాటు వలన స్థానికంగా కూడా బీద ప్రజలకు వైద్య సేవలు అందుతాయని వారన్నారు. పట్టణంలో వీరు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సింగసాని గురు మోహన్, ఏపీ సగర చైర్మన్ గానుగపెంట రమణమ్మ, బంగారు శీనయ్య, వైస్ చైర్మన్ లు సాయి కృష్ణ గోపాల స్వామి, విశ్రాంత ఎంఈఓ శీలం గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## పితానికి శుభాకాంక్షలు తెలిపిన కొవ్వలి ఫాలోవర్స్



నరసాపురం, డిసెంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా శనివారం నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు పితాని సత్యనారాయణను కొమ్ముచిక్కాల గ్రామంలోని ఆయన నివాసంలో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పితాని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంకు భాస్కర నాయుడు, మల్లాడి మూర్తి, ఆకుల భుజంగరావు, కోరాడ పాపారావు, నందా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం: ఎమ్మెల్యేలు గ్రంధి, మంతెన



భీమవరం, డిసెంబర్ 9 (ప్రజాపాలన ప్రతిది) :ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని ప్రతి ఒక్కరూ మంచి హృదయం కలిగి ఉండి ఎదుటి వారికి సాయం చేసినప్పుడే ఆ దేవుని ఆశీస్సులు వారిమీద ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం బస్టాండ్ ఎదురుగా కేశవరావు హైస్కూల్ గ్రౌండ్ లో జిడివి పౌండేషన్, ఎఫ్ఎఫ్ సిఐ సంయుక్త నిర్వహణలో నిర్వహించిన సేవకులు ఐక్య క్రిస్మస్ వేడుకలను అయన ప్రారంభించి మాట్లాడారు. ముందుగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ శాంతి, కరుణ, ప్రేమ మార్గాలను అనుసరించడం ద్వారా ఉన్నతంగా జీవించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెల్ఫేర్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎండి ఇస్మాయిల్, జిడివి పౌండేషన్ చైర్మన్ జి. రాజేష్ ఖన్నా, అంతర్జాతీయ ప్రసంగికులు డాక్టర్ రంగరాజు, జాతీయ అధ్యక్షులు పాస్టర్ పీటర్ పుట్టా, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ గోగులమండ భవానీ, సువార్త గాయని కేజియా సునీల్, రాష్ట్ర ప్రొటెక్షన్ ప్రెసిడెంట్ పాస్టర్ స్టీఫెన్ బాబు, థోమష్, యిర్రింకి రాజు, అడపా ప్రసాద్, కృపా సాక్షి పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శివపార్వతుల కళ్యాణ వేడుకలు



గుడివాడ : స్థానిక శ్రీరాంపురంలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర శ్రీ బాల గణపతి స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం శివపార్వతుల శాంతి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ పీఠలపై 108 మంది దంపతుల జంటల కూర్చొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శైవాగమ శాస్త్ర ప్రకారం వేద పండితుల పర్యవేక్షణలో స్వామివారి కల్యాణ వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం, మానవాళి హితం కోరుతూ కార్తీక మాసంలో స్వామివారి శాంతి కళ్యాణ వేడుకలు నిర్వహిస్తున్నామని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 010, డిసెంబరు 2023

# రెండు కర్రల సాము అవసరం

బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం కాగల అవకాశాలపై దృష్టి ఎంత అవసరమో, సంస్థాగతంగా, పాలనాపరంగా స్వయంగా తనలో చోటుచేసుకున్నాయనుకునే లోటుపాట్లను సవరించుకోవటం కూడా అంతే అవసరం. ప్రజలు ఈ రెండింటినీ గమనిస్తారు. కాంగ్రెస్ తన హామీలు అమలుపరుస్తున్నదా లేదా? పరిపాలన సజావుగా సాగుతున్నదా లేదా? అని ఒక కంట చూస్తారు. ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌లో దిద్దుబాటుకు సంబంధించి జరుగుతున్నదేమిటో కూడా మరో కంట గమనిస్తారు. కనుక బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ వైఫల్యాలుంటే వాటిని ఎత్తిచూపుతూనే, తనను తాను సరిదిద్దుకోవటం ద్వారా మాత్రమే ప్రజల విశ్వాసం తిరిగి పొందగలదు. కాంగ్రెస్ కుప్పలుతెప్పలుగా ఇచ్చిన హామీల అమలు అసాధ్యమని, అందుకు అవసర మైన ఆర్థిక వనరులు రాష్ట్రానికి లేవనే మాట నిపుణుల నుంచి బలంగా వినవస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాల అమలుకే నిధులు బొటాబొటిగా ఉండేవి. కాగా, కాంగ్రెస్ పార్టీ ఆ పథకాలను కొనసాగించటమే గాక వాటిలో కొన్నింటి కోసం మరింత ఖర్చు చేయగలమని చెప్పింది. ఉదాహరణకు రైతుబంధు. అదిగాక అనేక కొత్త పథకాలు ప్రకటించింది. ఉదాహరణకు వ్యవసాయ కూలీలకు సొమ్ము. ఆరు గ్యారంటీలు కాక మరికొన్ని డిక్లరేషన్లు కూడా ఉన్నాయి. ఇట్లా అన్నింటికి కలిపి అయ్యే మొత్తం అసలు రాష్ట్ర బడ్జెట్‌నే మించిపోగలదని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదంతా విఫలమైనట్టయితే ప్రజల్లో అసంతృప్తి తీవ్రస్థాయిలో ఏర్పడగలదని ఎవరైనా చెప్పగలరు. ఇదంతా గాక కాంగ్రెస్‌లో గ్రూపు కలహాలు, రాజకీయ అస్థిరత అన్నది మరొక అంశం. అందువల్ల పరిపాలనపై ప్రభావం ఉన్నా లేకపోయినా, ప్రజలు మెచ్చుకోగల పరిస్థితి కాదది. వారు దానిని ఇంతకాలం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండిన స్థితితో పోల్చి చూస్తారు. అయినా వారికి హామీల అమలు, అభివృద్ధే ప్రధానమవుతాయి. కనుక బీఆర్ఎస్ పార్టీ ఈ పరిస్థితులను గమనిస్తూ, అందులో ప్రజలకు, రాష్ట్రానికి నష్టం చేయగలవాటిని, కాంగ్రెస్ హామీల రీత్యా ప్రజలను నిరాశపరచగలవాటిని ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతుండ వలసిందే. ఇదంతా ఒక చేత చేసే ఒక కర్రసాము. అయితే గుర్తించవలసిందేమంటే, కేవలం ఒక కర్రసాము వల్ల బీఆర్ఎస్‌కు తిరిగి గెలుపు లభించటం కష్టం. పరిస్థితులు అంతగా కలసివస్తే, నెగెటివ్ ఓటు గణనీయంగా పెరిగితే సాధ్యం కావచ్చు. కానీ, తేలిక కాదు. ఎందుకంటే, ప్రజలు బీఆర్ఎస్ గురించి, 'వీళు మాత్రం మారిందేమిటి?' అన్నా అనవచ్చు. అటువంటి భావన ఏర్పడితే, కాంగ్రెస్‌పై గల నెగెటివ్ ఆలోచన అదృశ్యం కాకున్నా కొంత తగ్గే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ విఫలమైతీరుతుందని, అప్పుడు అవకాశం తిరిగి తమకు ఆటోమేటిక్‌గా రాగలదని బీఆర్ఎస్‌లో కొందరు ఆశిస్తుండవచ్చు. పైన చెప్పినవన్నీ ముఖ్యంగా వారు ఆలోచించవలసిన విషయాలు. రాగలకాలంలో జరగవలసింది, కాంగ్రెస్ వైఫల్యాల మాట ఎట్లున్నా ఎట్లుండకపోయినా, మౌలికంగా బీఆర్ఎస్ పటిష్ఠంగా మారి, లోటుపాట్లను తొలగించుకొని, తిరిగి ప్రజల విశ్వాసాన్ని వెనుకటి స్థాయిలో పొందటం. అది రెండవ చేతితో చేసే రెండవ కర్రసాము అవుతుంది. అట్లా కాకుండా కేవలం కాంగ్రెస్ వైఫల్యాలపై దృష్టిపెట్టి అది జరిగితేనే తిరిగి అధికారానికి రావాలనుకోవటం పెద్ద తప్పు అవుతుంది. ఈ సారి ఎన్నికల ఫలితాలను యథాతథంగా పరిశీలించినప్పుడు, బీఆర్ఎస్‌కు లభించిన ఓట్లు, సీట్లు గణనీయమైనవే. అదెంత వాస్తవమో అవి 2018తో పోల్చినప్పుడు బాగా తగ్గాయన్నది కూడా అంతే వాస్తవం. ఇది ఒకటి కాగా పార్టీ గెలుపోటములతో నిమిత్తం లేకుండా ముఖ్యమంత్రి స్థానానికి కేసీఆరే ఇప్పటికీ అందరికన్న అర్హుడని, తన పరిపాలన సంతృప్తికరమని ప్రజలు అన్ని సర్వేలలో పోలింగ్‌కు ముందు, తర్వాత సైతం చెప్పిన మాటలు గమనార్హం. బీఆర్ఎస్ పార్టీకి ఇప్పుడు ఈ స్థాయి గౌరవప్రదమైన ఓట్లు, సీట్లతో పాటు, అంతకన్న ముఖ్యంగా నాయకుడు కేసీఆర్ పట్ల, ఆయన ప్రభుత్వ పాలన పట్ల, ఈ ఓటమిలోనూ ఈ స్థాయిలో గల సానుకూల ప్రజాభిప్రాయం పెద్ద బలాలు. ఇంత ఉండినా పార్టీ ఎందుకు ఓడిందన్న ప్రశ్నకు ఆయా సర్వేలలో ప్రజలే వివరణ ఇచ్చినందున ఇక్కడ తిరిగి రాయనక్కరలేదు. జరగవలసింది అక్కడినుంచి ఆరంభించి ఇంటి గోడలను, నేలను తిరిగి మెత్తుకోవటం. రెండవ చేత చేసే రెండవ కర్రసాము ఇదే. ఈ రెండింటినీ చేయటంలోనే సరైన రాజకీయ విజ్ఞత ఉంటుంది. ఇందులో రెండవ పని ఇప్పటినుంచే జరగాలి కానీ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల కోసం వేచి చూడనక్కరలేదు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం తనకు తాను వంద రోజుల గడువు పెట్టుకున్నది. ఆరు నెలల దాకా వేచి చూద్దామన్నారు కేసీఆర్. కొత్త ప్రభుత్వం ఆధ్వర్యంలో కొత్త బడ్జెట్ వచ్చి, ఆయా అభివృద్ధి, సంక్షేమాల విషయమై ప్రభుత్వ విధానాలు, కేటాయింపులు ఏమిటో స్పష్టత వచ్చి, వాటి అమలు మొదలయ్యేది ఏప్రిల్ నుంచి గనుక, తర్వాత మరొక రెం డు నెలలు కలిపి ఆరు నెలలని కేసీఆర్ అన్నారేమో చెప్పలేం. అదే అనుకుంటే, ప్రభుత్వానికి ఇచ్చే ఈ ఆరు మాసాల కాలాన్ని ప్రభుత్వానికి ఇచ్చినా, ఈ కాలమంతా బీఆర్ఎస్‌కు సెలవు కాలం కానక్కరలేదు. పైన చెప్పుకొన్న రెండవ చేతికర్ర సామును పార్టీ కోసం ఇప్పటినుంచే మొదలు చేయవచ్చు. అది పార్టీ విషయాల పరిశీలన, లోటుపాట్ల సవరణ, సంస్థ బలోపేతం. ఒకవైపు ఈ పనిచేస్తూనే ఈ కాలంలో ప్రభుత్వ పనితీరును గమనించటం సహజంగా జరిగే పని. ఆరు నెలల తర్వాత ఇంకొక చేతి సాము ప్రభుత్వ వైఫల్యాలపై మొదలవుతుంది. ఈ రెండు సాములు ఏ విధంగా మొదలై సాగుతాయ నే దృశ్యాలు ప్రజలకు అప్పటినుంచి కనిపిస్తాయి. ప్రభుత్వం పనితీరు గురించి ప్రజలకు 2024 ద్వితీయార్థం నుంచి ఆరంభించి మాటలు, గ్యారంటీలు, మ్యానిఫెస్టోలకు ఆవల వాస్తవమైన, ఆచరణపూర్వకమైన పాలన ఏ విధంగా ఉండేదీ అనుభవానికి వస్తుందన్న మాట. ఆ వేళకు బీఆర్ఎస్ పార్టీ తనను తాను గరిష్ఠ స్థాయిలో లోప రహితం, శక్తివంతం చేసుకొని సిద్ధంగా ఉండవలసి ఉంటుంది. నిజానికి ఇటువంటి లోపాలు పార్టీ నిర్మాణపరంగా, నిర్వహణ పరంగా ఉన్నందువల్లనే ఇతర పార్టీలు గాని, కొందరు మేధావులు గాని చేసిన అనేక అసత్య ప్రచారాలకు సకాలంలో, సమర్థవంతంగా బీఆర్ఎస్ సమాధానాలు చెప్పలేకపోయింది. అదే విధంగా ప్రభుత్వం చేసిన మంచి పనులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించలేకపోవటం, ప్రజల సందేహాలను, ఫిర్యాదులను తెలుసుకొని వారిని సమాధాన పరచలేకపోవటం వంటివన్నీ చివరికి నష్టాలను కలిగించాయి.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# అవినీతి రహిత భారత్ కై ఉద్యమిద్దాం..

భారత దేశంలో అవినీతి అన్ని రంగాల్లో అన్ని రకాల సేవల్లో పేరుకుపోయింది. రేషన్ కార్డ్ పొందడం నుండి పరిశ్రమలస్థాపన వరకు చిన్న చిన్న పనులు చేసే కాంట్రాక్టర్ల కు పనులు జరుగాలంటే అవినీతి ఒక సాధనం అయ్యింది. ప్రభుత్వ సేవలు అందించే ఉద్యోగులు సేవలు పొందే ప్రజల మధ్య అవినీతి రాజ్యమేలుతుంది. ప్రభుత్వం ఉచితంగా అందించే విద్య 'వైద్య 'సేవల్లో లంచం ఇవ్వందే పనులు జరగని స్థితి నెలకొన్నది. అవినీతికి పాల్పడిన అధికారులను శిక్షించే చట్టాలు ఉన్నప్పటికీ 'హెచ్చరికలు చేసినప్పటికీ సమాజంలో అవినీతి మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. అవినీతి అధికారం ఒకే నాణానికి (బొమ్మ బొరుసుగా) రెండు ముఖాలుగా మారి పోయాయి. అవినీతి పై అవగాహన చైతన్యం కలిగించడానికి అవినీతిని ఎదిరించి ఎలా పోరాడాలి అనే విషయాలపై అవగాహన కల్పించడానికి నిర్దేశించేది అంతర్జాతీయ అవినీతి వ్యతిరేఖ దినోత్సవం. దీనిని ప్రపంచమంతా జరుపుతారు. అవినీతి వల్ల జరుగుతున్న పరిణామాలు అవినీతిని అరికట్టడానికి ఉన్న చట్టాల మీద అవగాహన 'తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. 2003లో 'ఐ 'రా'స అక్టోబర్ 31న నిర్వహించిన అవినీతి వ్యతిరేక సదస్సులో ప్రతి ఏడాధి డిసెంబర్ 9తేది నాడు ప్రపంచ వ్యాప్తంగా అవినీతి వ్యతిరేక దినోత్సవం జరుపుపాలని నిర్ణయించారు.

**అవినీతి పేదరికం**

ప్రపంచంలోఅవినీతి లేని దేశం' రంగం లేదంటే అతిశయోక్తి కాదేమో అనిపిస్తుంది. ప్రపంచ మంతా అవినీతి మయమైంది. అవినీతి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు క్యాన్సర్లలాగ పరిణమించింది. పేదల అభివృధ్ధి కొరకు అమలుచేసిన అభివృధ్ధి సంక్షేమ పథకాల ఫలితాలు లబ్ధిదారులకు అందని స్థితి నెలకొన్నది. పేదల అభివృధ్ధి కొరకు అమలుచేసిన అభివృధ్ధి పథకాలలో అవినీతి చోటు చేసుకోవడం వల్ల వారి స్థితిగతులను మార్చడానికి చేపట్టిన చర్యలు 'పథకాలు ఆశించిన ఫలితాలు ఇవ్వధం లేదు . పేదలు మరింత పేదరికం లోకి నెట్టి.వేయబడి పేదలు నిరుపేదలు లౌతున్నారు. పేదవర్గాల జీవన ప్రమాణాలు' కొనుగోలు శక్తి పెరుగక "సామాన్యుని సాధికారిత" కలగానే మిగిలిపోయింది. అవినీతి నిర్మూలనకు వ్యతిరేకంగా ప్రభుత్వం ' ఎన్జీఓ లు' స్వచ్ఛంధ సంస్థలు సమిష్టిగా అవినీతి వ్యతిరేక పోరాటాలు చేసినప్పటికీ అవినీతిపై ప్రజలకు అవగాహన కలిపించే ప్రయత్నాలు చేసినప్పటికీ అవన్నీ ప్రజల అవసరాల ముందు పనిచేయని స్థితి నెలకొన్నది.

**అవినీతి భారత్**

దేశంలో రాజకీయాలు' వ్యాపారాలు' ప్రభుత్వ ఆఫీసులు :ప్రైవేట్ రంగాలు' ప్రతి రంగం ప్రతి.సేవా డబ్బులు ఇవ్వందే పని జరగని స్థాయికి చేరుకుంది. ప్రభుత్వ నిధులు 'పాలసీలు' పథకాలు అల్లంత దూరాన ఆగిపోతున్నాయి.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే పలు అభివృధ్ధి సంక్షేమ పథకాల అమలులో జరుగుతున్న స్కాములు( కుంభకోణాలు) అవినీతి అడ్డగా మారి అభివృధిని అడ్డుకుంటుంది.

**అవినీతి గణాంకాలు భారత్**

2012బి2019 అధ్యయనం ప్రకారం మనదేశం( భారత్) అవినీతి ఎక్కువగా జరుగుతున్న దేశాల జాబితాలో వుంది . చైనా తో పోలిస్తే అభివృద్ధిలో మనదేశం వెనుకబడి ఉన్న అవినీతిలో మాత్రం ముదంజలో వుంది. ప్రపంచంలోనే అవినీతి బాగా ప్రభలిన దేశాలలో భారత దేశం ఉన్నది .

"ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ" అద్యయనం ప్రకారం ప్రభుత్వ ఆఫీసుల్లో పని కావాలంటే పని కోసం 75 శాతం ప్రజలు లంచాలు చెల్లించు కోవాల్సి వస్తుందని. 2017 లో ప్రకటించిన ఈ సర్వేలో మన దేశం రాంక్ 94 వుంది." లంచం ఇవ్వడం పుచ్చుకోవడం నేరాలు" గా పరిగణించే చట్టాలు చుట్టబండలైనాయి. అవినీతికి పాల్పడిన ఉద్యోగిని ఉద్యోగం నుండి తొలగించ డమే సరియైన శిక్ష అని సుప్రీమ్ కోర్టు పేర్కొంది. అవినీతి నిర్మూలన చట్టాలు కాగితాలకే పరిమితమైనాయి.

**ప్రపంచ అవినీతి సూచిక.భారత్**

2021లో ప్రపంచ అవినీతి సూచిక ప్రకారం. భారత దేశం ప్రపంచంలో ని 180 దేశాల అవినీతితో పోలిస్తే మనదేశం 85వ స్థానం గత సంవత్సరం 183 దేశాల తోపోలిస్తే 95 వా స్థానం శ్రీలంక 79వ స్థానం' చైనా 80.వ స్థానం' డెన్మార్క్ ఫిన్లాండ్' న్యూజిలాండ్ స్వీడన్ 'సింగాపుర్ 'స్విజర్లండ్ ' దేశాలు అతి తక్కువ అవినీతి కలిగిన దేశాల జాబితాలో మొదటి 6 స్థానాల్లో ఉన్నాయి.

**అవినీతి అభివృధికి అడ్డంకి**

భారత దేశంలో మౌలిక వసతుల కల్పనకు ప్రతి యేటా రూ " 10 లక్షల కోట్లు రోజుకురూ' 2750 కోట్లు గంటకు రూ''115 కోట్లు నిమిషానికి రూ''1.80కొట్లుఖర్చు పెడుతున్నారు. దాదాపు 9 కోట్ల మంది నిరుద్యోగులు ఉన్నారు35 కోట్ల మంది నిరక్షరాస్యులు ఉన్నారు. 52 కోట్ల మందికి రక్షిత మంచినీటి సౌకర్యం లేదు. మరుగుదొడ్ల సౌకర్యం లేదు. ప్రతి పథకంలో అవినీతి ప్రభిలిపోయింది. ఎయిడ్స్ మహమ్మారి కన్న.ఎక్కువగ వేగంగావ్యాపిస్తుంది .అదుపు లేని పెనుభూతంగా అవినీతి పెరిగి అభివృద్ధికి అడ్డంకిగా నిలుస్తుంది.2007 లో ఢిల్లీకి చెందిన "ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ %డ% సెంటర్ ఫర్ మీడియా స్టడీస్'' సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో11 ప్రజాసేవా అంశాల్లో ఒదో ఒకదానిని పొందేందుకు మూడు వంతులు మంది నిరుపేదలు ఏడాదికి రూ'' 900కోట్లు చెల్లించినట్లు తేలింది.2009 లో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం భారత దేశం 542 మంది ఎం 'పిలలో 120.మంది ఎం'పిల మీధ (నాలుగో వంతు )క్రిమినల్ చార్జీలు ఎదురుకుంటున్నట్లు 2008 లో.వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. మనుషులని అక్రమంగా తరలించడం' ఇమ్మిగ్రేషన్ నిభంధనల ఉల్లంఘున' రేప్ హత్యలాంటి ఆరోపణలు ఇందులో ఉన్నాయి.1948 నుండి2008 నాటికి దేశం నుండి రూ" 20లక్షల కోట్ల మేరకు డబ్బు అక్రమంగా విదేశాలకు చేరుకున్నట్లు అంచనా.



**అవినీతి ప్రభుత్వ రంగ సంస్థలు**

భారత దేశంలో ప్రభుత్వ, రంగ సంస్థలు ఆఫీసులు అవినీతికి అడ్డాగా మారినాయి. ప్రజా పనులు రోడ్లు కాలువల తవ్వ కం నీటి వనరులు ఆనకట్టల నిర్మాణం .గిడ్డంగుల నిర్మాణం రైల్వే ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రతి దశలో టెండర్ దశ వరకు కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా మారింది .చేసిన పనులలో.నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం ప్రభుత్వ అధికారులు 'కాంట్రాక్టర్లు చేతులు కలపడం అవినీతికి పాల్పడటం వల్ల ఫలితంగా రోడ్స్ 'ప్రభుత్వ భవనాలు ప్రాజెక్టులు ఆనకట్టలు త్వరగా పాడైపోయి. కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుంది .

**మారని ప్రభుత్వ అధికారులు**

రవాణా రంగం 'ఆదాయ పన్ను' శాఖ రెవెన్యూ డిపార్ట్మెంట్ ' సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు 'గనులు 'కరెంట్ 'సివిల్ సప్లై డిపార్ట్మెంట్ పోలీస్ శాఖ 'పంచాయతి రాజ్ విభాగాలలో అవినీతి తీవ్ర స్థాయిలో వున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల కాలములో తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారులను పట్టుకుంటున్న అధికారులలో మార్పు రాలేదు. భూమి పత్రాలు ఇవ్వడం పాస్ పుస్తకాలు భూమిసర్వే పనుల్లో అధికారుల చేతులు తడపనిదే పని కావడం లేదు.

**అవినీతి నిర్మూలన మార్గాలు**

అవినీతి వ్యతిరేకతకు ప్రతి కుటుంభం యూనిట్ కావాలి. నీతి నిజాయితీ మానవీయ విలువలు పాటశాల కళాశాల స్థాయిలో పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి. విద్యార్థుల్లో యువతలో అవినీతి నిర్మూలన చట్టాల మీద సదస్సులు సమావేశాలు నిర్వహించాలి.నీతి నిజాయితీ చట్టబద్ధ పాలన 'జవాబుదారీ తనం పాటించిన నిజాయితీ గల ఉద్యోగులకు "అవార్డ్స్" ఇవ్వాలి. అవినీతి కి పాల్పడిన అధికారులను అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టిచ్చిన వ్యక్తిని స్వచంద సంస్థలకు ప్రభుత్వం అవార్డ్స్ ఇవ్వాలి. ప్రతి ప్రభుత్వ 'ప్రైవేట్ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అవినీతి నిర్మూలన మార్గాలమీద సమావేశాలు నిర్వహించాలి.నిర్ణీత కాలవ్యవధిలో ఉద్యోగులు తమ భాధ్యతలు నిర్వహించే పాలనా పరమైన సంస్కరణలు చేపట్టాలి.కేంద్ర స్థాయిలో అవినీతి నిరోధక విభాగం ఏర్పాటు' లోకాయుక్త అంబుడ్స్మెన్ వ్యవస్థలు సమాచార హక్కు చట్టం 'సిటిజెన్ చార్టర్ ఏర్పాటు 'ఫిఫ్త్ పిల్లర్" అనే సంస్థ జీరో రూపీ నోట్లను జారీచేసింది.ఎవరైన లంచం అడిగితే ఈ నోట్లను ఇవ్వాల్సిందిగా సూచించింది. లంచం తీసుకోవడం నేరం అనే హెచ్చరిక ఆ నోట్ల పై ఉంటుంది.

**అవినీతి జవాబుదారీతనం**

ప్రజలలో ప్రశ్నించే తత్వం పాలకులలో అధికారులలో జవాబుదారితనం పారదార్శనికత పెరిగినపుడు మాత్రమే అవినీతి తగ్గుతుంది.ప్రభుత్వ రంగం సంస్థలు విడుదల చేస్తున్న నిధులు పనితీరును పారదర్శకంగా చూప కలిగితె కొంత మేరకు అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చు. సమాచార హక్కు చట్టం అనేది ప్రతి భారతీయుని చేతిలో ఆయుధం వంటిది దీని ద్వారా సమాచారాన్ని సేకరించి కోర్టులలో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేయడం ద్వారా అవినీతిని బట్ట బయలు చేయవచ్చు .తర్వాత కాలములో అవినీతి తగ్గుముఖం పడుతుంది.

**అవినీతి ఎన్నికల సంస్కరణలు**

చట్ట సభలకు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు నీతి నిజాయితీ పరులకు టికెట్ల ఇచ్చి రాజకీయ రంగములో జరుగుతున్న ధన ప్రాబల్యం అడ్డుకోవాలి. రాజకీయ పార్టీలు అవినీతికి పాల్పడిన అభర్తులకు టికెట్లు ఇవ్వకూడదు. ఎన్నికల సమయములో నోటుకు ఓటు కొనే సంస్కృతిని ఎన్నికల కమిషన్ అడ్డుకోవాలి. ఎన్నికల కమిషన్ నిర్ణయించిన దాని కన్నా ఎక్కువ ఖర్చు చేస్తే ఆర్థిక ప్రలోభాలతో ఓటర్లను ఆకర్షించేందుకు చేసే అవినీతి అక్రమ కార్యకలాపాలను నిషేధిస్తూఎన్నికల సంస్కరణలు ప్రభుత్వం చేపట్టి అమలు చెయ్యాలి. ప్రజాస్వామ్యంలో ధన స్వాముల ప్రవేశం అడ్డుకోవాలి. అక్రమాలకు అవినీతికి కుంభకోణాల్లో చిక్కుకున్న వారిని అవినీతి ఆరోపణలు వున్న వారు చట్ట సభ సభ్యులుగా ఎన్నిక కావడానికి అనర్హులుగా ప్రకటించాలి

**అవినీతి నేరమయ రాజకీయాలు**

నేరమయ చరిత్ర వున్న వ్యక్తులు చట్ట సభలకు ప్రతినిధులుగా పోటీ చేయడాన్ని నిషేధించే చట్టాలను ఎన్నికల సంస్కరణలు ప్రవేశ పెట్టినీతి వంతులు సమర్థులు ప్రజా ప్రతినిధులు గా ఎన్నికయ్యే వాతావరణం కలిపిస్తే రాజకీయ అవినీతి సాంద్రత తగ్గుతుంది.

**అవినీతి డిజిటల్ టెక్నాలజీ**

ప్రభుత్వ రంగం' ప్రైవేట్ రంగంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని "డిజిటల్ టెక్నాలజీ'' వినియోగించి అవినీతిని అరికట్టేందుకు బహుముఖ చర్యలు తీసుకోవాలి.

**అవినీతి వినియోగదారుల చైతన్యం**

వస్తు 'సేవల' క్రయ విక్రయాలలో వినియోగదారులు తప్పని సరిగా రసీదులు పొంది వినియోగదారులు తమ హక్కుల పరిరక్షణ కు పాటుపడాలి. మార్కెట్లో జరుగుతున్న మోసాలను అడ్డుకొని వ్యాపార రంగములో జరుగుతున్న అవినీతి నిర్మూలనలో ప్రతి వ్యక్తి చైతన్య వంతమైన పాత్ర పోషించి అడ్డు అదుపు లేకుండా విస్తరిస్తున్న అవినీతిని అడ్డుకోవాలి.నిరంతర అప్రమత్తత తో అవినీతి అంతానికి పాటుపడాలి.

**అవినీతి చట్టాలపై అవగాహన**

సమాచార హక్కు చట్టం పట్ల అందరూ అవగాహన పెంచుకొని ప్రజా పనుల్లో జరుగుతున్న అవినీతిని ఎక్కడికక్కడ నిలదీయాలి. అవినీతి నిర్మూలన ను%శ్రీ%ప్రతి పౌరుడు సామాజిక భాధ్యతగా స్వీకరించాలి.' "ఎవ్వరో వస్తారని ఏదో చేస్తారని "ఎదిరి చూడకుండా ప్రతి పౌరుడు చైతన్య వంతమై అవినీతి నిర్మూలన లో క్రమశిక్షణ గల సైనుకునిగా పనిచేయాలి" లంచం ఇవ్వడం తీసుకోవడం నేరం" 'అనే భావన అందరిలో రావాలి.అవినీతి నిర్మూలన చట్టాల పై.అవగాహన పెంచుకుందాం. దేశాన్ని 'రాష్ట్రాన్ని "అవినీతి రహితంగా "మార్చుదాం అవినీతి అక్రమాల మీద ప్రజలను చైతన్య పరుస్తూప్రభుత్వం' పౌరసమాజం' మహిళా యువత 'ధార్మిక 'స్వచ్ఛంధ సంస్థలు సమిష్టిగా ఉద్యమించి అవినీతి రహిత భారత్ నిర్మాణానికి పునరంకితం మౌదాం. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం. అవినీతి అంతం మన వంతం కావాలి.అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం అంటే కేవలం అవినీతిని అరికట్టే విధానాలు తెలుసుకొనితర్వాత రోజు మరిచిపోయి మళ్ళీ అవినీతికి పాలుపడకుండ ప్రపంచములోని ప్రతి దేశ ప్రభుత్వం 'ప్రతి పౌరుడు అవినీతి నిర్మూలనేలక్ష్యంగా ఉద్యమిస్తే అవినీతి రహిత సమాజం ఆవిర్భవిస్తుంది.

**నేదునూరి కనకయ్య**

# రాష్ట్రానికి మరిన్ని "శ్రీ సిటీ" లు కావాలి"

### సి.ఆర్. మీడియా అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : శ్రీ సిటీ ద్వారా రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కొత్తపుంతలు తొక్కుతుందని సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కొనియాడారు. ఇంతటి బృహత్తర పారిశ్రామిక వాడను తీర్చదిద్ది, సమర్ధవంతంగా నిర్వహిస్తున్న ఎం.డి. సన్నారెడ్డి రవీంద్ర సేవలను ఛైర్మన్ ప్రశంసించారు. వేలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించిన శ్రీ రవీంద్ర దేశ సేవలో తరిస్తున్నట్లు తాము భావిస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ మోహన రెడ్డి పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యానికి అనుగుణంగా పలు పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న సంగతిని ఆయన గుర్తు చేశారు. శ్రీ సిటీ కి సుమారు 2 లక్షల 50 వేల కోట్ల పెట్టుబడులు తరలి వచ్చాయన్నారు. 28 దేశాలక చెందిన పరిశ్రమలు శ్రీ సిటీ లో యేర్పాటవ్వడం హర్షణీయమన్నారు. దేశంలో పెట్టుబడులకు అనువైనవిగా విదేశీ పారిశ్రామిక వేత్తలు భావించే 10 ముఖ్య ప్రాంతాల్లో శ్రీ సిటీ ఒకటి గా నిలవడం గర్వకారణమన్నారు. మొత్తం 210 పరిశ్రమలకు గాను, నిర్వహించ బడుతున్న 165 పరిశ్రమల్లో ప్రత్యక్షంగా 65 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలిగాయన్నారు. పరోక్షంగా మరొక 2.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. చుట్టుపక్కల గ్రామాల యువతకు తమ పరిశ్రమల అవసరాలకు తగిన శిక్షణ ఇచ్చి మరీ ఉద్యోగ అవకాశాలు కలిపించడం జరిగిందన్నారు. ఎనిమిది వేల ఎకరాల్లో విస్తరించిన శ్రీ సిటీ లో పర్యవరణం, పారిశుధ్యం ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయి లో నిర్వహించడం ఆదర్శప్రాయమని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మేనేజింగ్ డైరక్టర్ సన్నారెడ్డి రవీంద్ర బాబు ను ఛైర్మన్ దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా 2008 లో అప్పటి సి.యం. వై. ఎస్. రాజశేఖర రెడ్డి శ్రీ సిటీ యేర్పాటు ప్రతిపాదించి, స్వయంగా ప్రారంభించిన సంగతిని ఛైర్మన్ గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వై. ఎస్. రాజశేఖర రెడ్డి తలపెట్టిన పారిశ్రామిక వాడలు అమలయ్యి పారిశ్రామిక అభివృద్ధి జరిగి వుంటే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి వుండేవని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయ్యేదని ఆయన అన్నారు. శ్రీసిటీ ని సందర్శించిన కొమ్మినేనికి ఎం. డి సన్నారెడ్డి రవీంద్ర సాదర స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒ.ఎస్.డి. ఎస్. శ్రీనివాస జీవన్, శ్రీ సిటీ జి.ఎం రవి కృష్ణ తదితర్లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఓట్లు తీసివేయడం అమానుషం

### మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగో పాల్ తాతయ్య



జగ్గయ్యపేట డిసెంబర్ 9 ప్రజా పాలన ప్రతినిధి వైసీపీ ప్రభుత్వం కేవలం తెలుగుదేశం పార్టీ సానుభూతిప రులు అభిమానులు ఓట్లను తొలగించే కార్యక్రమానికి పూనుకున్నారని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు ఇ ది ప్రజాస్వామ్యానికి మంచి పద్ధతి కాదని హితువు ప లికారు కారణం లేకుండా ఒకరి ఓటును తీసివేయటం రాజ్యాంగపరంగా సరైన నిర్ణయం కాదని దీనిని వారు వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన తెలిపారు. ఓట్ల చేర్పులకు మార్పులకు తొలగింపులకు అధికారు ల నిర్ణయించిన గడువు ఈరోజుతో ముగియనుంది. ఇప్పటివరకు కూడా బిఎల్వోలు కానీ అధికారులు కా నీ పూర్తిగా ఎక్కడ క్షేత్ర స్థాయిలో పూర్తి విచారణ చే యలేదన్నారుమాకున్న సమాచారం మేరకు అధికార పార్టీ నాయకులు వాలంటీర్ల ద్వారా తెదేపా సాను భూతి పరుల ఓట్ల తొలగింపు ఫామ్ 7 వేస్తున్నార న్నారునిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసిన వాలంటీ ర్, మరియు ఉద్యోగుల మీద వారిని ప్రోత్సహించిన వారి మీద రాష్ట్ర, జిల్లా ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేస్తాం, అవసరమైతే న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయి స్తామని హెచ్చరిస్తున్నామన్నారుతెలుగుదేశం పార్టీ నాయకులు, బి ఎల్ ఏ లు, బూత్ ఇన్చార్జిలు దృష్టి పెట్టాలని కోరడమైనదిఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షు లు కట్టా వెంకట నరసింహారావు, తెదేపా నాయకులు కర్రీ శేషగిరిరావు( చిన్న), సయ్యద్ అన్వర్, షేక్ మాధా ర్ సాహెబ్, మారేపల్లి సౌరి, కళ్యాణపు సూర్యప్రకాశ రావు,,పొట్టబతిన. గంగాధర తదితరులు పాల్గొన్నా రు.

# ముస్లింల షాదీ ఖానాకు మోక్షం



జగ్గయ్యపేట డిసెంబర్ 9 ప్రజా పాలన ప్రతినిధి ఎప్ప టి నుంచో ఎదురుచూస్తున్న ముస్లింల షాదీ ఖానాకు ముహూర్తం ఖరారైంది ఈనెల 11వ తేదీన షాదీ ఖానాకు శంకుస్థాపన కార్యక్రమం జరుగుతున్నదని ప్ర భుత్వ విప్ సామినేని ఉదయభాను తెలిపారు ము ఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా హాజరవుతారని ఆయన తెలిపారు కోదాడ రోడ్డు శాంతి నగర్ సమీపంలో రూ. 75 లక్షలతో నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు మాట్లాడుతూ తా ము ఎంతోకాలం నుంచి ఎదురుచూస్తున్న నుతన షాదిఖానా నిర్మాణం ప్రభుత్వవిప్ సామినేని ఉదయ భాను గారి కృషితో నెరవేరడం సంతోషంగా ఉందన్నా రు. ఇప్పుడున్న షాదీఖానా చాలా ఇరుకుగా ఉండ టంతో వివాహ సందర్భాల్లో అనేక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నామని తెలిపారు. విశాలమైన షాదీఖానా నిర్మాణం విషయాన్ని ఉదయ భానుదృష్టికి తీసుకు రావడంతో ఆయన ప్రభుత్వం నుంచి రూ. 75 లక్షల ను మంజూరు చేయించారన్నారు. ఈనెల 11న జరిగే కార్యక్రమానికి ముస్లిం మైనార్టీ సోదరులు పెద్ద సం ఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఉ దయభాను మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న షాదిఖానా నిర్మాణానికి నెల 11న శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడున్న షాదిఖానా ఇరుకుగా ఉండడంతో నూత నంగా 75 లక్షల రూపాయలతో షాదీఖానా నిర్మిస్తు న్నామని చెప్పారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. వారి కోసం ఎన్నో సంక్షేమ కార్య క్రమాలు చేపట్టినట్టు తెలిపారు. అలాగే డిప్యూటీ సీ యం పదవిని ఇచ్చి వారికి గౌరవం ఇచ్చిందని తెలి పారు. చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకున్నా రని ఉదయభాను గారు విమర్శించారుఈ కార్యక్ర మంలో ముస్లిం సోదరులు, పార్టీ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లలు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు: ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్



గుడివాడ : చిన్న పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కూడ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ అన్నారు. శనివారం కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్ జాషువా, గుడివాడ డీఎస్పీ శ్రీకాంత్ అదేశాల మేరకు పట్టణంలో పలుచోట్ల లైసెన్స్ లేని వారిపై ఎంటివంటి ఇన్సరెన్స్ లేని వాహనలపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో వాహనములకు సంబంధించిన సరైన పత్రములు లేని, , డ్రైవింగ్ లైసెన్స్లేని వారిపై, మద్యం సేవించిన వారిపై ఎంవియాక్ట్ ప్రకారం తగుచర్యలు తీసుకొవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, ఏ విధమైన వాహనమును నడపరాదన్నారు. సెల్ఫోన్ ఉపయోగిస్తూ వాహనమును నడిపై వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పింపిచడం జరిగిందన్నారు. ప్రతి వాహనదారుడు నిభందనల ప్రకారం నడుచుకోవలని చూచించారు.

# ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకుంటే రైతుల తరపున పోరాడతా...

### జనసేన ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర వెల్లడి



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 9: మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. శనివారం నాడు ఆయన గోకవరం మండలంలో పలువురు రైతులను కలిసి, తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతుల భూములను,కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని,దేశం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని,రాష్ట్రం బాగుంటే గ్రామాలు,పల్లెలు పచ్చగా ఉంటాయని ఆయన అన్నారు. అటువంటిది మన రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయానికి నీట మునగడం చాలా బాధాకరమన్నారు.రైతు కంటతడి పెట్టడం రాష్ట్రానికి శ్రేయస్కరం కాదన్నారు. జగన్ ప్రభుత్వం మొదట తడి ధాన్యాన్ని కూడా కొంటాం అని ప్రకటించి, ఇప్పుడు తడిగా ఉంటే ధాన్యం కొనడం కుదరదు అంటూ మాట మార్చింది అన్నారు. అధికారులు రైతులను నష్టపరిహారం కోసం ఒకటికి పది సార్లు కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ధాన్యం ఆరబెట్టుకుని తీసుకు రమ్మంటున్నారని, ధాన్యం ఆరబెట్టడానికి రైతు కూలీలకు అదనంగా ఖర్చు చేయాల్సి ఉంటుందని, ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం ఆ కూలీలకు సరిపోతుందని ఆయన అన్నారు.కావున తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారంగా ఎకరానికి 20,000 చొప్పున నష్టపరిహారం అందించాలని,నష్టపోయిన రైతుల వద్ద తడి ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని పాటంశెట్టి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు నష్టపోయిన రైతులలో కొంతమంది గత ఏడాది కూడా ఇలానే నష్టపోయారని,గత ఏడాది నష్టపోయిన వారికి నేటి వరకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదు అన్నారు.గత ఏడాది చేసినట్లే ఈ ఏడాది కూడా రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో జాప్యం జరిగితే రైతుల తరపున పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేంతవరకు జనసేన పార్టీ రైతులకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటంశెట్టి వెంట జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి దోసపాటి సుబ్బారావు, గోకవరం మండల రైతు విభాగం అధ్యక్షులు ప్రగడ ప్రభ,మండల ఉపాధ్యక్షుడు గవిని దుర్గాప్రసాద్, గోకవరం టౌన్ కన్వీనర్ పదిలం మురళి,టౌన్ ఎస్సీ సెల్ కన్వీనర్ నేతల నరేంద్ర, జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోసి తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన పాఠం శెట్టి



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 9: గోకవరం మండలంలోని అనారోగ్యంతో ఉన్న పలువురు నాయకులను శనివారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠం శెట్టి సూర్యచంద్ర పరామర్శించారు. ఈ సందర్భంగా గోకవరంలో అనారోగ్యంతో బాదపడుతున్న జగ్గంపేట నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షుడు నక్కా రామరాజు ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గోకవరంలోని జనసేన నాయకుడు గాజింగం నాని ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్నారు అందువలన గాజింగం నాని ఆరోగ్య పరిస్థితి కూడా అడిగి తెలుసుకున్నారు. గోకవరంలో అనారోగ్యంతో బాధపడుతున్న రాష్ట్ర వైకాపాఎ సీసీఎల్ కార్యదర్శి వరసాల ప్రసాద్ కుమారుడు గణేష్ యొక్క ఆరోగ్య పరిస్థితి కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు.

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...? మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

కావలెను
స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్డ్ డిపాజిట్పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ వైస్ ప్రెసిడెంట్, సెల్: 9133312134

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

## తెలంగాణలో నియంతృత్వ పాలన అంతమయింది

**శ్రీవారి సేవలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్**

తిరుమల:చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ శనివారం ఉదయం తిరుమలలో సుప్రభాత సేవలో కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తరువాత అయన ఆలయం బయట మీడియాతో మాట్లాడారు. తెలంగాణ లో నియంతృత్వ పాలన అంతమయింది. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రజా ప్రభుత్వం వచ్చింది. సింగరేణిలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. మిషన్ భగీరథ పెయిల్ అయిఐది, ఎక్కడా మంచి నీరు రావడం లేదు. కాలేశ్వరం ప్రాజెక్టులో దోపిడీ జరిగింది. కాలేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ముంపు బాధితులకు న్యాయం చేస్తామని అన్నారు. పది సంవత్సరాలలో ప్రజా ధనం దుర్వినియోగం పై వైట్ పేపర్ తీసుకురావాల్సి ఉంది. అవినీతి సొమ్ముతో ఇతర రాష్ట్రాలలో రాజకీయాలకు దుర్వినియోగం చేశారు.ధరణి పోర్టల్ తో కల్వకుంట్ల కుటుఐబం భూ దందాకు పాల్పడింది.రాష్ట్రంలో దోపిడిపై శ్వేత పత్రం విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించానని అన్నారు.

### తిరుమల శ్రీవారి సేవలో ఆర్ జే డీ అధినేత లాలూ

తిరుమల:తిరుమల శ్రీ వారిని ఆర్.జే.డి అధినేత లాలుప్రసాద్ యాదవ్ దర్శించు కున్నారు. రాత్రి తిరుమల వెళ్లిన వీరు ఇవాళ స్వామి వారికి జరిగే సుప్రభాత సేవలో పాల్గొన్నారు. సతీమణి రబ్రిదేవి, కుమారుడు తేజస్వి యాదవ్ ఇతర కుటుంబ సభ్యులతో శ్రీవారి దర్శనం లో పాల్గొన్నారు లాలు. స్వామి వారి దర్శనం అనంతరం హుండీలో కానుకలు సమర్పించి మ్రొక్కులు చెల్లించు కున్నారు. లాలు కుటుంబానికి రంగ నాయకుల మండపం లో అర్చకులు వేద ఆశీర్వాదం ఇవ్వగా, తీర్థ ప్రసాదాలను టీటీడీ సిబ్బంది అందజేశారు.

# ఏపీ బీజేపీపై ఫోకస్..

విజయవాడ, డిసెంబర్ 9, :బిజెపి ఏపీపై ఫోకస్ పెట్టిందా? పొత్తులపై కీలక నిర్ణయం తీసుకుందా? ముందుగా ఓ కీలక నాయకుడిని పంపించిందా? సదరు నాయకుడు ఒక నివేదికను బిజెపి పెద్దలకు అందించారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జాతీయ స్థాయిలో చక్రం తిప్పే ఓ నాయకుడు రహస్యంగా విజయవాడ వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. పొత్తులపై ఓ నలుగురు సీనియర్ అధికారుల అభిప్రాయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పొత్తులతో ముందుకు వెళితే ప్రయోజనమా? లేకుంటే ఒంటరి పోరే శ్రేయస్కరమా? అని సదరు నేత విస్తృత చర్చలు జరిపినట్లు సమాచారం. ఎక్కువమంది అభిప్రాయాన్ని క్రోడీకరించి బిజెపి పెద్దలకు నివేదించినట్లు తెలుస్తోంది. 2014 మాదిరిగా టిడిపి జనసేన బిజెపి కలిసి వెళ్లాలి అన్నది పవన్ కళ్యాణ్ భావన. చంద్రబాబు సైతం పొత్తు కోసం మొన్నటి వరకు ఆరాటపడ్డారు. కానీ గతం మాదిరిగా ఇప్పుడు అంత ఆత్రం చూపించడం లేదు. పవన్ కళ్యాణ్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో బిజెపి కూడా తమతో వస్తుందని తేల్చి చెబుతున్నారు. అటు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పొత్తుపై ఎటువంటి సానుకూల ప్రకటనలు చేయకపోయినా.. వైసీపీ సర్కార్ పై దూకుడుగా ఉన్నారు. జనసేన విషయంలో సానుకూలంగా మాట్లాడుతున్నారు. అదే సమయంలో టిడిపి పై ఎటువంటి వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం లేదు.పొత్తులపై ఊగిసలాట జరుగుతున్న ఈ సమయంలో జాతీయస్థాయిలో పలుకుబడి ఉన్న ఓ నాయకుడు ఏపీలో పర్యటించి వివరాలు సేకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో కర్ణాటకలో సైతం బిజెపి వ్యవహారాల్లో సదరు నాయకుడు చక్రం తిప్పిన సందర్భాలు ఉన్నాయి. అటువంటి నేత ఏపీలోనే నలుగురు బిజెపి సీనియర్లను కలిసి చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అయితే అందులో మెజారిటీ నాయకులు చంద్రబాబుతో పొత్తు పెట్టుకోవడమే మంచిదన్న నిర్ణయం వెల్లడించినట్లు తెలుస్తోంది.జగన్ అధికారం దూరం చేస్తేనే మేలన్న స్థిరమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు సమాచారం.అయితే గతంలో చంద్రబాబు వ్యవహార శైలి సైతం ఈ సందర్భంగా కొందరు నేతలు గుర్తు చేసినట్లు తెలుస్తోంది. గతంలో రెండు సార్లు బిజెపితో పొత్తు పెట్టుకుని చంద్రబాబు చివరి నిమిషంలో దెబ్బేశారు. మరోసారి అదే పరిస్థితి తలెత్తే అవకాశం ఉందా? అని ఆరా తీసినట్లు తెలుస్తోంది. అయితే జగన్ రూపంలో బలమైన ప్రత్యర్థి ఉండడంతో చంద్రబాబు మునుపటిలా బిజెపి విషయంలో వ్యవహరించలేరని సదరు నాయకులు చెప్పినట్లు సమాచారం. టిడిపి, జనసేనతో కలిసి వెళితేనే సీట్లు, ఓట్లు పెరుగుతాయని.. ముఖ్యంగా ఎంపీ స్థానాలను గెలుచుకోవచ్చని బిజెపి నాయకులు చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నివేదికను బిజెపి అగ్ర నేతలకు సదరు కీలక నేత చేరవేసినట్లు సమాచారం. మరి హై కమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## సీట్లపై క్లారిటీ...


గుంటూరు, డిసెంబర్ 9, :టిడిపి, జనసేన మధ్య సీట్ల సర్దుబాటు పూర్తయిందా? జనసేన పోటీ చేయబోయే నియోజకవర్గాలపై క్లారిటీ వచ్చిందా? అందుకే విశాఖలో పవన్ ఆ ప్రకటన చేశారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వచ్చేది టిడిపి,జనసేన ప్రభుత్వమేనంటూ పవన్ తేల్చి చెప్పారు. ఒంటరిగా పోటీ చేస్తే వైసీపీకే లాభమని.. మీరు చెబుతున్న సీఎం పోస్టు దక్కాలంటే ఇన్ని సీట్లు గెలిపించండి అంటూ పవన్ పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం చర్చనీయాంశంగా మారింది.పొత్తులో భాగంగా జనసేనకు టిడిపి 50 సీట్లు ఇవ్వనుందని ప్రచారం జరుగుతోంది. అయితే అంత సీన్ లేదని 20 నుంచి 30 సీట్లు ఇచ్చే అవకాశం ఉందని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తగ్గాల్సి వచ్చిందని.. కనీసం 40 సీట్లు ఇస్తే కానీ జనసేన ఒప్పుకునే స్థితిలో లేదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే పవన్ కీలక ప్రకటన చేశారు. తాను ఎందుకు టిడిపితో పొత్తు పెట్టుకున్నది? పార్టీ శ్రేణులకు వివరించే ప్రయత్నం చేశారు. విశాఖలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతూ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు.జనసేన ఒంటరిగా పోటీ చేస్తే వైసిపికి ఛాన్స్ ఇచ్చినట్టేనని తేల్చేశారు. బలమున్న స్థానాల్లో గెలుపు పొందుతామని.. ఓట్లు చీలి వైసీపీకి లాభిస్తుందని.. అందుకే టిడిపి తో కలిసి నడవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ఆరు నూరైనా.. నూరు ఆరైనా వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసే వెళ్తామని తేల్చి చెప్పారు. సీఎం పదవి విషయంలో చంద్రబాబుతో కూర్చొని మాట్లాడతానని కూడా పవన్ చెప్పుకొచ్చారు. భారీ మెజారిటీలే మన విజయానికి సూచికలని.. రేపటి రోజున అలా గెలిచి 30 నుంచి 35 సీట్లు గెలిపించాలని.. అప్పుడే తనదైన శైలిలో జనసేన పాలన అందిస్తుందని పవన్ తేల్చి చెప్పారు. దీంతో పొత్తులో భాగంగా జనసేనకు 30 నుంచి 35 సీట్లు టిడిపి కేటాయించే అవకాశం ఉందని ప్రచారం ప్రారంభమైంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## అనంతలో మట్టి మాఫియా..!



అనంతపురం, డిసెంబర్ 9, :ఉమ్మడి అనంతపురం జిల్లాలో మట్టి మాఫియా రాజ్యమేలుతోంది. కాంట్రాక్టర్ల వద్ద నుండి వసూలు చేస్తున్న సీనరేజీని ఏమాత్రం ప్రభుత్వానికి చెల్లించకుండా ఏకంగా అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తూ డబ్బును దండుకుంటున్నారు. ఇదంతా బహిరంగంగా జరుగుతున్నా గనుల శాఖ చోద్యం చూస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా అమిగోస్ సంస్థకు సీనరేజీని వసూలు చేయడానికి బాధ్యతలు మార్చి నెల నుండి అప్పజెప్పింది. మట్టి తవ్వుతున్న కాంట్రాక్టర్ల నుండి సీనరీజని వసూలు చేసి నెలకు దాదాపు 11 కోట్ల రూపాయలను గనుల శాఖకు చెల్లించాలని ఆదేశించింది. కానీ, ఒప్పందం ప్రకారం ఏ నెల కూడా ఆ మేరకు చెల్లించిన దాఖలాలు లేవు. ప్రభుత్వ పనులకు మాత్రమే మట్టి తవ్వకాలకు తాత్కాలిక పర్మిట్లు ఇస్తారు. కాంట్రాక్టర్లు చేస్తున్న పనుల వివరాలను తీసుకుని తాత్కాలిక పర్మిట్లు మంజూరు చేయాలి అయితే అమిగోస్ సంస్థకు సంబంధించిన కొంతమందికి ఆ సంస్థ తాత్కాలిక పర్మిట్లు మంజూరు చేసినట్టు.. తద్వారా లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని అక్రమంగా తరలించి అమ్ముకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బుక్కరాయసముద్రంలో సర్వే నంబర్ 113, ఆత్మకూరు మండల కేంద్రంలోని సర్వే నంబర్ 290, పెద్దపప్పూరు మండలంలోని జూటూరు సర్వేనెంబర్ 1-281, పామిడి మండలంలోని వంక రాజ కాలువ గ్రామ పరిధిలో సర్వే నంబర్ పేర్కొనకుండానే తాత్కాలిక పర్మిట్లు మంజూరు చేశారు. ఆత్మకూరులో రాజశేఖర్ వంక రాజు కాలువలో ప్రవీణ్ కుమార్ పేరున తాత్కాలిక పర్మిట్లు మంజూరు అయ్యాయి.అయితే, ఈ ఇద్దరికీ ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టులు లేవని సమాచారం. అయినా హంపాపురం, నర్సినేకుంట, బుక్కరాయసముద్రం, నరసాపురం, యల్లనూరు, మండలాల్లో యదేచ్ఛగా పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలను జరిపారు. వారిద్దరూ కూడా అమిగో సంస్థకు చెందిన వారే అని ఆయా గ్రామస్తులు కూడా పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు.అయితే, తవ్వకాలకు అనుమతులు ఉన్నా కూడా తవ్వకాలు జరపకూడదంటూ అమిగోస్ సంస్థ ప్రతినిధులు దౌర్జన్యం చేస్తున్నారని లీజు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై గనుల శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ఫలితం లేకపోయిందని చెబుతున్నారు. లీజుదారుడుని అయినప్పటికీ తవ్వకాలు జరుపుకున్నా సీనరేజి కట్టాలని అమిగో సంస్థ ప్రతినిధులు ఒత్తిడి తెస్తున్నారంటూ గుంతకల్లులో ఐదవ వార్డ్ నెంబర్ కుమారుడు దర్గా రమేష్ ఇటీవల ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వీటిపై గనుల శాఖ అధికారులను సమాచారం కోసం ప్రయత్నించిన వారి వద్ద నుండి ఎటువంటి స్పందన రావడం లేదు.

## ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక నాయకత్వం విఫలం....







బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి : బాపట్ల జిల్లాలో తుఫాను ప్రభావిత ప్రాంతాలలో జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసి రైతులకు మరియు ఈ ప్రాంతానికి సహాయం చేయాలని పెద్ద మనసుతో మన ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి బాపట్ల వచ్చారు.కానీ మన సమస్యలను మరియు అవసరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం లో స్థానిక నాయకత్వం పూర్తిగా విఫలం అయ్యింది. బాపట్ల నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా మురుగునీరు పారుదల కాలువలు మరియు సాగునీరు పారుదల కాలువలకు పూడిక తీయక మరియు మరమత్తులు చేయక రైతులకు ఇబ్బందికర పరిస్థితి ఉన్నది. నియోజకవర్గంలో లో ప్రధాన సాగునీటి కాలువ అయిన కొమ్మమూర్ కెనాల్ తుఫాను కారణంగా అనేక చోట్ల కట్టలు తెగి పొంగి ప్రవహించింది. అలాగే ప్రధాన మురుగునీటి కాలువ నాగరాజు కాలువ జిల్లెళ్ళమూడి వంతెన వద్ద కట్టలు పొర్లి పెను ప్రమాదం జరిగే సమయానికి అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి పంట భూములు ముంపుకు గురికాకుండా కాపాడారు. అదేవిధంగా తుంగభద్ర డ్రైన్ మరియు పేరాల డ్రైన్ లు మరమత్తులు చేయక అనేక చోట్ల పంట భూములు ముంపుకు గురయినాయి. బాపట్ల సముద్ర తీరప్రాంతంలో ఉన్నందున ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీరు మన నియోజకవర్గం నుండి ప్రవహించే డ్రైన్ ల నుండి సముద్రం లో కలువవలసి ఉంది. ఈ కారణంగా మన ప్రాంతం ముంపుకు గురి అయ్యే అవకాశం ఎక్కువ. కొన్ని వేల ఎకరాలకు కొమ్మమూర్ కెనాల్ ద్వారా సాగునీరు అందుతున్నప్పటికి గత కొన్ని సంవత్సరాలుగా మరమత్తులు చేయలేదు. గ్రామాలలో తడిసిన పంట ఆరపెట్టడానికి ప్లాట్ఫారంలు లేవు. అలాగే పంట నిల్వ చేసుకోవడానికి గిడ్డంగులు నిర్మించాల్సిన అవసరం ఉంది. జిల్లా కేంద్రం లో శీతల గిడ్డంగి ఒక్కటి కూడా లేదు. పూలు,కూరగాయలు నిల్వ చేసే సదుపాయం లేదు. నిన్నటి తుఫాను కారణంగా లక్షలాది రూపాయలు విలువ చేసే పూలు వెదుళ్ళపల్లి పూల మార్కెట్ లో నిలిచిపోవడంతో వ్యాపారస్తులు మరియు రైతులు నష్టపోయినారు. ఇటువంటి పరిస్థితుల్లో సాక్షాత్తు ముఖ్యమంత్రి వస్తే మన అవసరాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లలేని దుస్థితిలో మన స్థానిక నాయకత్వం ఉన్నది. తిరుపతి జిల్లాలో రు 30 కోట్ల వ్యయం తో వంతెన నిర్మాణం కోసం అక్కడి నాయకత్వం ముఖ్యమంత్రి నుండి హామీ పొందారు . ఇక్కడ కనీసం ఒక్క అవసరం తీర్చమని కూడా మన నాయకత్వం ముఖ్యమంత్రి ని కోరలేదు. ఇది మన నాయకత్వపు అసమర్ధతకు నిదర్శనం. ఇక ముందు అయినా ఇటువంటి పరిస్థితులు లేకుండా సమర్ధవంతమైన నాయకత్వం ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం లభిస్తుందని అడ్వకేట్, బాపట్ల జిల్లా, నరసాయపాలెం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పూర్వ అధ్యక్షుడు కళ్ళం హరినాద్ రెడ్డి ఆశిద్దాం అన్నారు




## విజయనగరంలో అతివృష్టి, అనావృష్టి

విజయనగరం, డిసెంబర్ 9,:నిన్న మొన్నటి వరకు చుక్క నీరు లేక కరువుతో అల్లాడి పచ్చని పొలాలు ఎండిపోయి గేదెలకు ఆహారంగా మారితే ఇప్పుడు మిచౌంగ్ తుఫాన్ మరోసారి రైతుల నడ్డి విరిచింది. మిచౌంగ్ తుఫాన్ ప్రభావం జిల్లా పై తీవ్రంగా పడింది. సుమారు మూడు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం వల్ల వరి తో పాటు పలు రకాల వాణిజ్య పంటలు పెద్ద ఎత్తున దెబ్బ తిన్నాయి. ప్రస్తుత వర్షాల వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. వేలాది ఎకరాల్లో వరి కోతలు కోసి పొలాల్లో ఉంచగా, మరి కొంత వరి కోతకు సిద్ధంగా ఉంది. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సరికి తుఫాన్ కారణంగా నీట మునగడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు రైతన్నలు. వర్షం బారిన పడకుండా కొంతమేర అయినా కాపాడుకుందాం అని రైతులు నానా అవస్థలు పడ్డారు.పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడ్డారు. రైతులంతా ఒకేసారి పొలంబాట పట్టడంతో కూలీలు కూడా దొరక్క తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఆడ, మగ అని తేడా లేకుండా కుటుంబం అంతా పొలాలకు వెళ్లి తమ పంటను కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించారు. పంట చేతికొచ్చే సమయంలో ఇలా తుఫాన్ ప్రభావంతో నీటి పాలవ్వడంతో లబోదిబోమంటున్నారు రైతులు. ఈ ఏడాది రైతులు వరి నాట్లు వేసిన దగ్గర నుండి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నాట్లు వేసిన కొద్ది రోజుల్లో ఏపుగా పెరిగిన పైరుకు ఎప్పుడూ లేని విధంగా తెగుళ్ల వరి పై దాడి చేశాయి. ఎన్నో ఫెస్టిసైడ్స్ వినియోగించి ఏదో ఒకలా కాపాడుకోగా, తరువాత వర్షాలు లేకపోవడంతో చాలా సమస్యలు ఎదుర్కొన్నారు. ఏదో ఒక విధంగా పైరును కాపాడుకునేందుకు చాలా ఖర్చు పెట్టి డీజిల్ ఇంజన్లు ద్వారా నీటిని అందించి సాగు చేశారు.ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి కొంత మేర పంటను కాపాడుకుంటే ఇప్పుడు తుఫాన్ అల్లకల్లోలం రేపింది. భారీగా కురిసిన వర్షాలతో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. వరితో పాటు మొక్కజొన్న, పత్తి, అపరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. జిల్లాలో సుమారు పదిహేను వేల ఎకరాల వరకు నష్టం వాటిల్లినట్టు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు.

అలాగే తడిసిన ధాన్యాన్ని తాము నష్టపోకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతున్నారు రైతులు.ముఖ్యంగా ఈ ప్రభావం ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఎక్కువగానే కనిపిస్తుంది. అందులో ముఖ్యంగా గజపతినగరం, మెంటాడ, సాలూరు, జియ్యమ్మవలస మండలాల్లోని రైతులు ఎక్కువగా నష్టపోయారు. తుఫాన్ పరిస్థితులను గమనించి అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి రైతులను అప్రమత్తం చేసినప్పటికీ నష్టం తప్పలేదు. ప్రకృతి కన్నెర్ర తో పెద్దఎత్తున నష్టపోయి అప్పుల పాలయ్యామని తమను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని విన్నవించుకున్నారు రైతన్నలు.

## ఏపీలో ఫ్రీ కరెంట్...




విజయవాడ, డిసెంబర్ 9, :కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో... ఉచిత కరెంట్ నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడటంతో, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఉచిత కరెంట్‌ను ఇచ్చే విషయాన్ని తెలుగుదేశం పార్టీ సీరియస్‌గా ఆలోచిస్తోంది. త్వరలో జనసేనతో కలిసి విడుదల చేయబోయే తన మ్యానిఫెస్టోలో ఈ విషయాన్ని చంద్రబాబు ప్రస్తావించనున్నట్లు సమాచారం. రెండు వందల యూనిట్ల లోపు కరెంట్ వాడే ఇళ్లు ఒక్క రూపాయి కూడా ఛార్జ్ చెల్లించక్కర్లేదు. ఇదే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం కీలకమైన హామీ కానుంది. అదే సీన్ కర్నాటకలో ఉచిత విద్యుత్ హామీని ఇవ్వడమే కాకుండా దానిని అమలు కూడా చేస్తున్నారు. అదే ధైర్యంతో తెలంగాణలో కూడా కాంగ్రెస్ ఈ హామీని ఇచ్చింది. వీటితో పాటు ఇచ్చిన ఆరు హామీల దిశగా చర్యలు ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ నూతన ఆర్థిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడిరచారు. తెలంగాణ లో కాంగ్రెస్ గెలుపుతో, ఏపీలో కూడా ఉచిత విద్యుత్ బ్రహ్మాస్త్రాన్ని తెలుగుదేశం సంధించనుంది. కాంగ్రెస్ కూడా తెలంగాణ లో ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా, సత్వరమే పోలవరం ప్రాజెక్ట్ పూర్తి వంటివి కూడా ప్రస్తావించనుంది. ఫ్రీ కరెంట్‌తో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, తెలుపు రేషన్ కార్డు ఉన్న మహిళల బ్యాంకు ఖాతాల్లో ప్రతీ నెలా నగదు జమ లాంటి హామీలు కూడా తెలుగుదేశం మ్యానిఫెస్టోలో చోటు చేసుకుంటాయి. వీటిని ఇప్పటికే చంద్రబాబు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో గెలుపు తెలుగుదేశానికి అత్యంత అవసరం. తన పార్టీని కాపాడుకోడానికి ఇదే దాదాపు చివరి అవకాశం. ఇప్పుడు కనుక ఓడిపోతే, సైకిల్‌ను అమాంతం కబళించడానికి భాజపా సిద్ధంగా ఉంది. అందుకే తెలుగుదేశం మ్యానిఫెస్టోలో చాలా హామీలు ఉంటాయి. ఈ హామీలకు అధికార వైకాపా ఎలా స్పందిస్తుందో చూడాలి. ఆంధ్రలో రాబోయేది హామీల కాలం. త్వరలోనే ఇంటికి మూడుపూటలా భోజనం సరఫరా, అన్నం కలిపి నోట్లో ముద్దలు పెడతాం లాంటి హామీలు (క)వినిపించినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

# ఎంత కష్టం... తీరని నష్టం...!



రాజమండ్రి, డిసెంబర్ 9, :ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత ప్రజలకు మిచౌంగ్ తుపాను తీరని నష్టం చేసింది. మూడు రోజుల పాటు కోస్తా జిల్లాలతో పాటు, రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో తీవ్ర నష్టం కలిగించింది. కోతకొచ్చి పంట నీట మునిగిన దృశ్యాలు కోస్తా జిల్లాలో ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి.బాపట్ల వద్ద మంగళవారం తీరం దాటే క్రమంలో గంటకు 100 నుండి 120 కి.మీ వేగంతో వీచిన ప్రచండ గాలులతో అనేక చోట్ల చెట్లు, విద్యుత్ స్థంబాలు నేలకూలాయి. గ్రామాలు అంధకారంలో చిక్కుకున్నాయి. భారీ వర్షాలతో అసలే అంతంతమాత్రంగా ఉన్న రోడ్లు మరింతగా దెబ్బతిన్నాయి. ఈ లెక్కలన్నీ తేలితే కానీ, వాస్తవంగా జరిగిన నష్టం ఎంతన్నది స్పష్టం కాదు.లక్షలాది ఎకరాల వరిపంట నీట మునిగింది. కొన్ని చోట్ల కోసి పొలాల్లో వేసిన ఓదేలు నీళ్లలో తేలుతూ కనపడుతున్నాయి. కళ్లాల్లో పోసిన ధాన్యం కూడా తడిసిముద్దయింది. తుపాన్ తీరం దాటిన బాపట్ల జిల్లాలోనే దాదాపు 2 లక్షల ఎకరాల దాకా వరిపంట నీటమునిగినట్టు ప్రాధమిక సమాచారం. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో కూడా కొంచెం అటుఇటుగా ఆ స్థాయిలోనే నష్టం జరిగినట్టు చెబుతున్నారు. నెల్లూరు,తిరుపతి జిల్లాలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లో కూడా కూడా వరిపంట నీట మునిగింది. వేల రూపాయల పెట్టబడితో పాటు, ఆరుగాలం పడ్డ కష్టం నీళ్ల పాలు కావడం రైతాంగం గుండెలు బాదుకుంటోంది. మిర్చి, పొగాకు, వేరుశనగ, పసుపు తదితర పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఈ ఏడాది సీజన్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో నానా కష్టాలు పడి పంటలు సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. తుపాను రాష్ట్రం వైపు దూసుకు వస్తుందని వారం రోజుల కింద నుంచే వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కానీ ప్రభుత్వం వైపు నుంచి తీసుకున్న చర్యలపై స్పష్టత లేదు. కానీ తుపాను వస్తుందని తెలిసినా.. నాగార్జున సాగర్ డ్యామ్ ను వివాదాస్పద రీతిలో అధీనంలోకి తీసుకుని నీటిని విడుదల చేసుకున్నారు. కానీ ఆ నీరు పొలాల్లోకి చేరే సరికి తుపాను వచ్చింది. ఆ నీరు వల్ల ఉపయోగం లేకపోయింది. అసలు సాగర్ డ్యామ్ పై డ్రామా విషయంలో రాజకీయం ఉందన్న ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని పక్కన పెడితే.. తుపాను సూచనలు వారం ముందు తెలిసినా.. రైతులు కనీసం ధాన్యాన్ని జాగ్రత్త చేసుకునే సౌకర్యాలు కూడా కల్పించలేదన్న విమర్శలను ప్రభుత్వం ఎదుర్కొంటోంది. ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు చాలా నింపాదిగా వ్యవహరిస్తారు. మూడేళ్ల క్రితం కడప జిల్లాలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయినప్పుడు ఆయన చాలా ఆలస్యంగా అక్కడ పర్యటించారు. ఆ సమయంలో ముఖ్యమంత్రి విచిత్రమైన వాదన వినిపించారు. తాను అక్కడికి వెళ్తే.. పనులకు ఆటంకం అవుతుందని అధికారులు అందరూ తనతో ఉంటే.. పనులు ఎవరు చేస్తారని అన్నారు. ఈ వాదన విన్న వారికి కాస్త విచిత్రంగా అనిపిస్తుంది. ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారంటే అధికారులు మరింత గట్టిగా పని చేస్తారు. కానీ సీఎం జగన్ మాత్రం అలా అనుకోవడం లేదు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ముఖ్యమంత్రి అక్కడకు వెళ్లాల్సిన అవసరం ఏమిటని.. సీఎం అక్కడకు వెళ్తే అధికారులంతా ఆయన వెంటే ఉంటారని ఇక సహాయ చర్యలు ఎవరు చేస్తారని చాలా సార్లు ప్రశఅనించారు. ఆ తర్వాత పలుమార్లు విపత్తులు వచ్చాయి కానీ సీఎం జగన్ అంత వేగంగా స్పందించలేదు. ఇప్పుడు మించౌంగ్ తుపాను విషయంలోనూ అంతే. ఓ వైపు తుపాను బీభత్సం సృష్టిస్తూంటే.. ఆయన ఓ పార్టీ నాయకుని కుటుంబంలో పెళ్లికి వెళ్లారు. కనకదుర్గ ఆలయంలో గతంలో చేసిన శంకుస్థాపనలకే మళ్లీ శంకుస్థాపనలు చేశారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు పర్యటన ఖరారైన రోజునే ఆయన కూడా ఒక్క రోజు వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించాలని నిర్ణయించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తుపాన్లు కొత్త కాదు. ప్రతి సంవత్సరం దాదాపుగా ఈ విపత్తుల బారిన పడుతూనే ఉంటాం. రాష్ట్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 1970 నుండి ఇప్పటి వరకు దాదాపు 60కి పైగా తుపాన్లు రాష్ట్రంపై ప్రభావం చూపాయి. వీటిలో తీవ్ర, అతితీవ్ర తుపాన్లు 35కు పైనే ఉన్నాయి. ఏడు తీవ్ర, అతి తీవ్ర తుపాన్లు రాష్ట్రంలోనే తీరం దాటాయి. తీర ప్రాంత జిల్లాల్లో దాదాపుగా 3.50కోట్ల జనాభా రాష్ట్రంలో నివసిస్తున్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో రానున్న సంవత్సరాల్లో ప్రకృతి వైపరీత్యాల ముప్పు మరింతగా పెరగనుంది. కోస్తా జిల్లాలో ముఖ్యంగా కృష్ణా, గోదావరి డెల్టాలో తొందరగా ఖరీఫ్ వరినాట్లు వేసేలా నీటియాజమాన్య చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత. ఇందులో రాజకీయ ప్రయోజనాలు, లేదా వ్యక్తిగత ప్రతిష్టలకు పోవడం గాకుండా రైతు ప్రయాజనాలను పరమావధిగా ప్రభుత్వం భావించాలి. కానీ విపత్తులు వస్తే ప్రభుత్వం ఏం చేస్తుందన్నట్లుగా ఉండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సీఎం జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు విపత్తులు వస్తే వెంటనే స్పందించేవారు. మునిగిపోయిన పొల్లాల్లోకి దిగి.. ఎకరాలకు పాతిక వేల వరకూ పరిహార ఇవ్వాలని డిమాండ్ చేసేవారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు బాధితులను పరామర్శించడం లేదు. ఎలాంటి విపత్తులు వచ్చినా ఏరియల్ సర్వే చేస్తున్నారు. నష్టపోయిన వారికి పరిహారం విషయంలోనూ ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నామని చెబుతున్నారు కానీ.. ప్రత్యేకంగా ఎలాంటి పరిహారం ఇవ్వడం లేదు. దీంతో రైతులు కుదేలవుతున్నారన్న ఆవేదన వ్యక్తమవుతోంది.

## పోటీకి దూరమంటున్న ఎంపీలు

విశాఖపట్టణం, డిసెంబర్ 9, : ఎంపీలుగా పోటీ చేసేందుకు వైసిపి నేతలు విముఖత చూపుతున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతతో పాటు ఈసారి భారీగా డబ్బులు ఖర్చు చేయాల్సి ఉండడమే ఎందుకు కారణం. ఒకప్పుడు ఎంపీ అంటే గౌరవం,మర్యాద. కానీ వైసీపీ ప్రభుత్వంలో ఎంపీ అంటే ఉత్సవ విగ్రహంగానే మార్చారన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో వీలు పెట్టడానికి ఎంపీ కి వీలు లేదు. పైగా ఢిల్లీలో ఎవరిని కలవాలన్నా వైసీపీ హై కమాండ్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్ని చేసి ఎంపీగా ఉండడం అవసరమా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.వచ్చే ఎన్నికల్లో చాలామంది సిట్టింగ్ ఎంపీలు పోటీ చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. వారి మనసంతా అసెంబ్లీ సీట్లు పైన ఉంది. ఎమ్మెల్యేగా పోటీ చేసి మంత్రి అవ్వాలని ఎక్కువమంది భావిస్తున్నారు. మరికొందరు ఎమ్మెల్యేగా ఉన్నా చాలు అన్న భావనకు వచ్చారు. రాష్ట్రంలో 25 ఎంపీ స్థానాలు ఉంటే.. అందులో దాదాపు 15చోట్ల కొత్త వారిని ఎంపిక చేయాల్సిన పరిస్థితి వచ్చింది. శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు ఏ స్థానానికి కూడా పెద్దగా డిమాండ్ లేదని టాక్ నడుస్తోంది. ఎవరైనా ఆసక్తి చూపితే రూ. 20 కోట్లు వరకు సమకూర్చుకోగలరా అన్న ప్రశ్న హై కమాండ్ నుంచి వస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో తామంత ఖర్చు చేయలేమని కొంతమంది ముఖం మీద చెప్పేస్తున్నారు. దీంతో బలమైన అభ్యర్థుల కోసం వైసిపి హై కమాండ్ అన్వేషిస్తోంది.ప్రస్తుతానికి మచిలీపట్నం,రాజంపేట, కడప స్థానాల్లో మాత్రమే సిట్టింగ్లకు మరోసారి ఛాన్స్ దక్కే అవకాశం ఉంది. ఎందుకంటే వారంతా దాదాపు సొంత మనుషులే. అయితే మిగతా చోట్ల మాత్రం కొత్త అభ్యర్థులను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉంది. టిడిపి జనసేన పొత్తు నేపథ్యంలో.. కొన్ని పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు ఎంత మాత్రం ముందుకు రావడం లేదు. అక్కడ బలమైన అభ్యర్థుల కోసం వైసిపి హై కమాండ్ జల్లెడ పడుతోంది. రాయలసీమలో సైతం రిజర్వుడు స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు పార్టీ ఫండ్ ఇవ్వలేమని తేల్చి చెబుతున్నారు. ఈ తరుణంలో ఆర్థికంగా స్థితి మంతులైన అభ్యర్థులను రంగంలోకి దించేందుకు వైసిపి కీలక నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో కీలక పార్లమెంటు స్థానాల నుంచి బరిలో దిగేందుకు సిట్టింగులు జంకుతున్నారు. కొంతమంది ముందుగానే పోటీ నుంచి తప్పుకుని.. తమ స్థానంలో ప్రత్యామ్నాయ నేతలను చూసుకోవాలని హై కమాండ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ పరిస్థితిని గమనించిన టిడిపి, జనసేన పార్టీ నాయకత్వాలు ఎంపీ అభ్యర్థులుగా బలమైన నేతలను బరిలో దించాలని చూస్తుండడం విశేషం. సాధారణంగా అధికార పార్టీ నుంచి టిక్కెట్ల కోసం ఒత్తిడి ఉంటుంది. కానీ ఏపీలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉండడం హాట్ టాపిక్ గా మారింది.

## ఇద్దరు సీఐలు సస్పెండ్

అనంతపురం: అనంతపురం జిల్లాలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న ఇద్దరు పోలీస్ అధికారులపై వేటు పడింది. తాడిపత్రి అర్బన్ సీఐ హమీద్ఖాన్, బుక్కరాయసముద్రం సీఐ నాగార్జునరెడ్డిని సస్పెండ్ చేస్తూ అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. వీరిద్దరినీ ఎస్పీ అన్బురాజన్ మధ్యాహ్నం వీఆర్కు తీసుకొస్తూ ఆదేశాలిచ్చారు. ఆ తరువాత కొన్ని గంటలకే సస్పెండ్ చేస్తూ డీఐజీ అమ్మిరెడ్డి ఉత్తర్వులివ్వడం పోలీస్ శాఖలో కలకలం రేపింది.కొందరు పోలీసుల తీరు వివాదాస్పదమవుతోంది. నిందితుల పట్ల విచక్షణా రహితంగా వ్యవహరిస్తున్నారు. వికలాంగులు, వృద్ధులు అని కూడా చూడకుండా కాఠిన్యం ప్రదర్శిస్తున్నారు. కరెంట్ షాక్, థర్డ్ డిగ్రీ లాంటివి ప్రయోగిస్తూ చిత్ర హింసలకు గురి చేస్తున్నారు. నిందితులను ఎట్టి పరిస్థితుల్లోనూ కొట్టవద్దనే రూల్ ఉన్నప్పటికీ పోలీసులు బేఖాతరు చేస్తున్నారు. నిందితులపై లాఠీన్యం చూపుతున్నారు. కాళ్లు, చేతులు, ఒళ్లు వాచిపోయేలా కొడుతున్నారు. అయినా చాలా చోట్ల ఇలాంటివి బయటకు రావడంలేదు. కానీ రెండు ఘటనలు మాత్రం బయటకు పొక్కడంతో ఉన్నతాధికారుల సీరియస్ అయ్యారు. ఇద్దరు పోలీస్ అధికారులను సస్పెండ్ చేశారు. అనంతపురం జిల్లా తాడిపత్రి సీఐతో పాటు బుక్కరాయసముద్రం సీఐలపై డీఐజీ అమ్మిరెడ్డి చర్యలు తీసుకున్నారు. యువకుడికి కరెంట్ షాక్ ట్రీట్ మెంట్ ఇచ్చారని తాడిపత్రి సీఐ హమీద్ ఖాన్ను సెస్పెండ్ చేయగా..వికలాంగుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని బుక్కరాయసముద్రం సీఐ నాగార్జున రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేశారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించాలని, కానీ థర్డ్ డిగ్రీ ఉపయోగించొద్దని పోలీసులకు డీఐజీ అమ్మిరెడ్డి సూచించారు. పోలీసులు చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఇక డబుల్ ఓట్లకు చెక్...



నెల్లూరు, డిసెంబర్ 9, :రాష్ట్రంలో డబుల్ ఓట్, డూప్లికేట్ ఓట్లపై ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ చెన్నై, బెంగుళూరులో ఓటు ఉన్న వారికి షాక్ ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఓ వ్యక్తికి ఒకే రాష్ట్రం, ఒకే నియోజకవర్గంలో ఓటు ఉండాలని తేల్చిచెప్పారు. 'ఓ వ్యక్తికి ఎక్కువ చోట్ల ఓట్లు ఉండడం నిబంధనలకు విరుద్ధం. ఫామ్ 6 ద్వారా కొత్త ఓటు మాత్రమే నమోదు చేయాలి. కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు డిక్లరేషన్ సైతం తీసుకోవాలి. వేరే ఎక్కడా తమకు ఓటు లేదని సదరు ఓటరు డిక్లరేషన్ ఇచ్చిన తర్వాతే కొత్త ఓటరుగా నమోదు చేయాలి. తప్పుడు డిక్లరేషన్, వివరాలు అందించిన వ్యక్తులపై కేసులు పెట్టాలి. అలాంటి వారిని జైలుకు పంపాలి.' అని సీఈవో స్పష్టం చేశారు. 20 ఏళ్లు పైబడిన వారు ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేస్తే అధికారులు విచారించి రిమార్క్ ఇవ్వాలని సూచించారు. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటు హక్కు ఉండేలా చూడాలన్నారు. ఇళ్లు మారే వారు ఓటుకు ఫామ్ 8 ద్వారా డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా తప్పుడు డిక్లరేషన్ సమర్పిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వేరే రాష్ట్రాల్లో ఓట్లు ఉన్న వారికి ఇక్కడ కూడా ఓట్లు ఉన్నాయని, ఇది నిబంధనలకు విరుద్ధమని వైసీపీ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎన్నికల సంఘం డూప్లికేట్, డబుల్ ఓట్లపై కీలక ఆదేశాలు జారీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఒక ఓటరుకు ఒక రాష్ట్రంలోనే ఓటు ఉండాలని స్పష్టం చేసింది.రాష్ట్రంలో 2024 అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల అధికారులు ఓటరు జాబితాను సిద్ధం చేసే పనిలో పడ్డారు. ఈ క్రమంలో కొత్తగా ఓటరు నమోదు, ఒక ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి ఓటు మార్పు, ఓటు హక్కు రద్దు చేసుకోవడం వంటి వాటికి ఈ నెల 9 వరకూ గడువు విధించారు. 2024, జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. దీని కోసం ఫారం - 6 ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. కుటుంబ సభ్యుల ఓట్లు వేరే పోలింగ్ బూత్ పరిధిలో నమోదైతే వాటిని ఒకే పోలింగ్ పరిధిలోకి మార్చుకోవచ్చని ఈసీ అధికారులు తెలిపారు.

ఫారం - 6ం భారత పాస్ పోర్ట్ తో విదేశాల్లో ఉంటున్న వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఫారం - 7 ద్వారా ఓటు తొలగించే అవకాశం ఉంటుంది. ఆఫ్ లైన్ లోనూ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లేదా బూత్ లెవల్ ఆఫీసర్ వద్ద ఓటు నమోదు చేసుకోవచ్చు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఫైనల్ జాబితాను జనవరి 5న విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఓట్ల తొలగింపునకు సంబంధించి ఎన్నికల సంఘానికి అధికార, ప్రతిపక్షాలు వరుస ఫిర్యాదులు చేశాయి. ఫారం - 7 ఎక్కువగా వినియోగిస్తూ ఓటర్ అనుమతి లేకుండానే ఓట్లను తొలగిస్తున్నారని రాజకీయ పార్టీలు ఫిర్యాదులు చేస్తున్నాయి. తెలంగాణలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు ఇక్కడ ఓటు వేయకుండా చూడాలని ఈసీకి వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అటు, తమ పార్టీ సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారని టీడీపీ నేతలు సైతం ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. తాజాగా, ఓటర్ల అవకతవకలపై టీడీపీ అధినేత చంద్రబాబు సైతం సీఈవోకు లేఖ రాశారు. దీనిపై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ఫిర్యాదులపైనా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారించింది. వీటి పరిష్కారం కోసం సీనియర్ ఐపీఎస్ అధికారులను జిల్లాల వారీగా పరిశీలకులుగా నియమించింది. వీరు జిల్లాల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఓటరు జాబితా రూపకల్పనపై అధికారులకు సూచనలు చేస్తూ, ఫిర్యాదులు వచ్చిన చోట స్వయంగా పరిశీలిస్తున్నారు



## త్రిష, కుష్బు లపై కేసు వేసిన ప్రముఖ నటుడు.!

గత కొన్ని రోజులు కితం తమిళ నాట రిలీజ్ అయ్యిన పాన్ ఇండియా చిత్రం "లియో" రిలీజ్ అయ్యి భారీ వసూళ్లుగా అందుకుంది సినిమా యూనిట్ అంతా హ్యాపీ. కానీ ఆ సినిమా హీరోయిన్ త్రిష విషయంలో అదే సినిమాలో నటించిన కోలీవుడ్ ప్రముఖ నటుడు మన్సూర్ అలీఖాన్ చేసిన కొన్ని అనుచిత వ్యాఖ్యలు దుమారం రేపాయి.దీనితో అతని వ్యాఖ్యలు ఖండిస్తూ అనేకమంది సినీ ప్రముఖులు త్రిష కి అండగా నిలబడగా వారిలో మన టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి కూడా తన గళమెత్తారు. అయితే ఈ తర్వాత తాను చిరు సహా త్రిష మరియు నటి కుష్బూలపై తనని అవమానించినందుకు కేసు వేస్తానని చెప్పుకొచ్చిన మన్సూర్ ఇప్పుడు అన్నంత పని చేసాడు.మొదటి ఒకటి రెండు పేర్లు చెన్నై లో ఉండే వ్యక్తులుగా త్రిష, కుష్బూ పేర్లని చేర్చగా తర్వాత చిరు పేరు కూడా పెట్టాడు.



## ఎడారిలో సానియా

**ఆట:** టెన్నిస్ స్టార్ సానియా మీర్జా పోస్టులతో ఇన్‌స్టాలో సందడి చేస్తోంది. సానియా విభిన్నమైన డిజైనర్ దుస్తుల్లో ఒక బాలీవుడ్ కథానాయికను తలపించడమే ఇందుకు కారణం. ముఖ్యంగా సోషల్ మీడియాలో సానియా స్టైలిష్ లుక్‌ని చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. అభిమానులు సానియా ఆకట్టుకునే డ్రెస్సింగ్ సెన్స్ కి సోషల్ మీడియాల్లో లైక్ లతో అభిమానం కురిపిస్తున్నారు. తాజా ఫోటోషూట్ లో 37 ఏళ్ల సానియా ఎడారిలో అలా ఒంటరిగా నిలబడి ఫోజులిచ్చింది. ఒక సాధాసీదా క్యాజువల్ వేర్ లో సానియా సింపుల్ గా కనిపించింది. ఈ ఫోటో అప్‌లోడ్ చేసిన గంటలోపే వేలాది పైగా లైక్‌లు, కిక్ లు హోరెత్తాయి. పాకిస్తాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్‌తో వివాహం కారణంగా సానియా ఇండియాలోనే కాకుండా పాకిస్తాన్‌లోను పాపులరైంది.

"గడచిన రెండు సంవత్సరాలుగా చెన్నైలో నిర్మిస్తున్న కళ్యాణ్ అమ్యూస్మెంట్ పార్క్‌పైనే వుంది. మరోవైపు బాలకృష్ణతో సినిమా చేయాలని ఎదురు చూస్తున్నా" అని అన్నారు ప్రముఖ నిర్మాత సి కళ్యాణ్. శనివారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా విలేకరులతో మాట్లాడారు.

- సహాయ దర్శకుడిగా నా కెరీర్ మొదలైయింది. దాదాపు 83 చిత్రాలని నిర్మించాను. తదుపరి బాలకృష్ణ గారితో సినిమా చేయాలనేది కోరిక. నిర్మాతని నిర్మాతగా గౌరవించే కథానాయకుడు ఆయన.
- వైజాగ్‌లో అంతర్జాతీయ చిత్రోత్సవం నిర్వహించాలని ప్రపోజల్ పెట్టాను. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ జరగడం లేదు. దాన్ని మళ్ళీ ఓపెన్ చేస్తే విశేషమైన గుర్తింపు వస్తుంది. దాన్ని మళ్ళీ జరపమని రేవంత్ రెడ్డి గారిని కోరుతాను. అలాగే చిల్డ్రన్ ఫిల్మ్ ఫెస్టివల్‌ని హైదరాబాద్ కు తీసుకురమ్మని కోరుతాం.
- నిర్మాణవ్యయం పెరగడానికి ఒకటని కాదండీ. దేనిమీద నియంత్రణ లేకుండాపోయింది. కొన్నాళ్ళు షూటింగులు ఆపాక పెద్ద సినిమాల్లో డబ్బు ఎక్కడ వృథా అవుతుందని గమనించారు కానీ అలా చేస్తే సినిమాలు తీసే పరిస్థితి



- నిర్మాత సి. కళ్యాణ్

## కడదాక చిత్రాలు నిర్మిస్తూనే ఉంటాను

- తమిళ్ న్యూ ఇయర్స్ డేకి అమ్యూస్మెంట్ ప్రారంభించాలని ఏర్పాట్లు చేస్తున్నాం. చెన్నైలో ఇలాంటి ప్రాజెక్ట్ రావడం అనేది ప్రభుత్వానికి చాలా మంచి పేరు తీసుకొస్తుంది. చిరస్థాయిగా నిలిచిపోయే ప్రాజెక్ట్ ఇది. ఇండియాలో తొలిసారి అందులో స్కై థియేటర్ ఏర్పాటు చేస్తున్నాం. ప్రారంభం తర్వాత మంచి ఆదాయాలు సంపాదిస్తామనే నమ్మకం వుంది. వచ్చిన ఆదాయాన్ని సినిమాలనిర్మాణం కోసం ఖర్చు చేస్తాం. కడదాక సినిమాలు తీస్తూనే వుంటాను.
- తెలంగాణ నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారిని పరిశ్రమ తరఫున వెళ్లి కలుస్తాం. చిరంజీవి గారితోపాటు జగన్ గారిని కలిసినప్పుడు కూడా చాలా సానుకూలంగా స్పందించారు.

వుండదనే భావనలోకి వచ్చి మళ్ళీ యథావిధిగా కొనసాగిస్తున్నారు. హిందీలో అరవై రోజుల్లో ఒక సినిమా పూర్తవుతుంది. ఇక్కడ అలాంటి సిస్టమ్ ఏమీ లేదు.

- నేను ఎప్పుడూ సినిమా ధోరణిలోనే వుంటాను. వెబ్ సిరిస్ కూడా సీరియల్ లానే. ఐతే దానికి బెటర్ వెర్షన్ తీస్తున్నారు. అయితే అలాంటి శ్రుతిమించిన కంటెంట్ నేను చేయలేను. రానురాను డిజిటల్ రైట్స్ తగ్గిపోతాయి. హీరోలు కూడా ఎక్కువగా వెబ్ సిరిస్‌ల వైపు వెళ్తారని భావిస్తాను.
- అవార్డుల వేడుకలు తగ్గడానికి కారణం నిజాయితీగా చెప్పాలంటే అవార్డు తీసుకున్న ఆర్టిస్ట్ కూడా ఇది తనకి ఒక గౌరవమని గొప్పగా భావించే పరిస్థితి లేదని నా అభిప్రాయం.

## ఎక్స్ ట్రా ట్రెండ్ ని పట్టుకున్న నితిన్



ఎనర్జిటిక్ హీరోగా టాలీవుడ్ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్న నటుడు నితిన్. జయం మూవీతో కెరియర్ స్టార్ట్ చేసిన నితిన్ తరువాత దిల్ తో వరుసగా రెండు హిట్స్ అందుకున్నాడు. అనంతరం కెరియర్ లో ఎక్కువగా కమర్షియల్ హీరోగా ఎస్టాబ్లిష్ అయ్యేందుకు మాస్ యాక్షన్ చిత్రాలు చేశారు. ఇవన్నీ డిజాస్టర్ అయ్యాయి. చాలా కాలం తర్వాత ఇష్క్ మూవీతో రొమాంటిక్ కామెడీ ట్రై చేసి సూపర్ హిట్ అందుకున్నాడు. నెక్స్ట్ గుండెఝారి గల్లంతయ్యిందే మూవీతో మరో హిట్ అందుకున్నాడు. రొమాంటిక్ కామెడీ అండ్ యాక్షన్ చిత్రాలతో నితిన్ కి ఎక్కువ హిట్ వచ్చాయి. డిఫరెంట్ గా ట్రై చేసిన, మాస్ కమర్షియల్ చేసిన ఫెయిల్యూర్ తప్పలేదు. భీష్మతో హిట్ కొట్టిన తర్వాత వరుసగా మూడు ఫ్లాప్ లు సొంతం చేసుకున్నాడు.అయితే ఈ సారి ఎలా అయిన హిట్ కొట్టాలని తన సక్సెస్ ఫార్ములా కామెడీని అండ్ యాక్షన్ ని ఎక్స్ ఆర్డినరి మెన్ లో ట్రై చేశాడు. ఈ సినిమా తాజాగా రిలీజ్ అయ్యి మిక్స్ డ్ టాక్ సొంతం చేసుకుంది. అయితే మూవీలో కామెడీ కోసం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న అన్ని రకాల కామిక్ మీమ్స్ ని వక్కంతం వంశీ ఫుల్ గా వాడేసాడు. ఈ కామిక్ ఎలిమెంట్స్ అన్ని కూడా సినిమాకి బలాన్ని ఇచ్చాయి.

బాలీవుడ్ లెజెండరీ, ఒకప్పటికి మాస్ హీరో ధర్మేంద్ర శుక్రవారం తన 88వ పుట్టినరోజు ఘనంగా జరుపుకున్నారు. ముంబై జుహులోని తన నివాసంలో కుటుంబసభ్యులు, అభిమానులు, కుమారులు సన్నీ డియోల్, బాబీ డియోల్ మధ్య

## ధర్మేంద్ర@88



భారీ కేక్ కట్ చేశారు. అందరూ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. లివింగ్ లెజెండరీ ధర్మేంద్ర వందకు పైగా చిత్రాల్లో నటించారు. షోలే, చుప్కే చుప్కే, ఫూల్ ఔర్ పత్తర్, సీతా ఔర్ గీత, ధరంవీర్ వంటి పలు హిట్ చిత్రాల్లో నటించారు. దక్షిణాది నిర్మాతలు నిర్మించిన చిత్రాల్లో సైతం ఆయన నటించారు.

బిగ్‌బాస్ ఫేమ్ భానుశ్రీ, సోనాక్షి వర్మ, అనురాక్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కలశ'. కొండా రాంబాబు దర్శకుడు. డా.రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించారు. ఈ చిత్ర ట్రైలర్‌ను దర్శకుడు మలినేని గోపీచంద్ విడుదల చేశారు. చిత్ర యూనిట్‌ను అభినందించారు. ట్రైలర్ బావుందని ప్రశంసించారు. ఈ సినిమా థ్రిల్లరా లేక హార్రరా అనేది తెలియకుండా చాలా బాగా ట్రైలర్ కట్ చేశారని అన్నారు. హీరోయిన్ భానుశ్రీ మాట్లాడుతూ మా సినిమా డిసెంబర్ 15న విడుదలవుతుంది అని తెలిపారు. దర్శకుడు కొండా రాంబాబు మాట్లాడుతూ కలశ చిత్రాన్ని వీక్షించి ఆశీర్వదించాల్సిందిగా కోరుతున్నాను. ప్రేక్షకులు మెచ్చే అంశాలు ఉన్నాయి అన్నారు. నిర్మాత మాట్లాడుతూ మా చిత్రాన్ని థియేటర్లలో చూడండి. మిస్ అవకుండా వీక్షించండి అన్నారు. హీరోయిన్ సోనాక్షి వర్మ మాట్లాడుతూ ఈ నెల 15న కలశ చిత్రం ప్రేక్షకుల ముందుకువస్తోంది అని చెప్పారు. ఇతర పాత్రల్లో జీవా, సమీర్, రవివర్మ తదితరులు నటించారు.

## ట్రైలర్ బావుంది



## షాకిస్తున్న స్టార్ హీరో నికర ఆస్తుల విలువ



2023 సంవత్సరం రణబీర్ కపూర్ కి అన్ని విధాలా కలిసొచ్చింది. అతడు ఆలియాను పెళ్లాడి ఒక బిడ్డకు తండ్రి అయ్యాక స్టార్ డమ్ వెలుగుతోందని చెప్పాలి. తూ జీతూ మరక్కర్- బ్రహ్మాస్త్ర- యానిమల్ లాంటి చిత్రాలతో బ్యాక్ టు బ్యాక్ విజయాలు అందుకున్నాడు. ఇప్పుడు యానిమల్ అతడి కెరీర్ బెస్ట్ చిత్రంగా నిలిచింది. తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన యానిమల్ బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. కంటెంట్ లో హింసాత్మక ధోరణిపై చాలా విమర్శలు ఎదురైనా కానీ సినిమాలో రణబీర్ కపూర్ నటన అద్భుతంగా ఉందన్న ప్రశంసలు కురిసాయి. ఇక ఇదే సందర్భంలో రణబీర్ కపూర్ నికర ఆస్తుల గురించి అభిమానుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. రణబీర్ ఇప్పటివరకూ ఒక్కో సినిమాకు 50కోట్ల వరకూ అందుకున్నాడు. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన 'యానిమల్' కోసం 70 కోట్ల రూపాయలను అందుకున్నట్లు కథనాలొచ్చాయి. అంతేకాదు.. అతడు రూ. 345 కోట్ల రూపాయల నికర ఆస్తులను కలిగి ఉన్నాడని సమాచారం. రణబీర్ సినిమాలు, వాణిజ్య ప్రకటనల్లో నటిస్తూ భారీగా పారితోషికాలు అందుకుంటున్నాడు. వెటరన్ స్టార్ రిషీ కపూర్- నీతూ జంట వారసుడిగా అతడికి ఆస్తులు భారీగా ఉన్నాయి. ఇటీవల రిషీజీకి చెందిన కొన్ని ఆస్తుల అమ్మకం ద్వారా రణబీర్ వాటాలు అందుకున్నాడు. నిర్మాణాల్లో ఉన్న భారీ భవంతుల్లోను అతడికి వాటాలు ఉన్నాయి. 2014 నుండి మ్యూజిక్ స్ట్రీమింగ్ కంపెనీ సావ్న్‌కు వాటాదారుగా ఉన్న అతడు బ్రాండ్ అంబాసిడర్‌గాను ఉన్నారు. ఇండియన్ సూపర్ లీగ్ జట్టు, ముంబై సిటీ FC లో రణబీర్ 35 శాతం వాటాను కలిగి ఉన్నాడు. అలాగే పర్యావరణ అనుకూల ఉత్పత్తి కంపెనీ బెకోలో కూడా ఆర్కే పెట్టుబడి పెట్టాడు. రణబీర్ కపూర్ బాంద్రాలో 4 %దీఎఖ% అపార్ట్‌మెంట్.. పూణేలోని ట్రంప్ టవర్స్‌లో 13 కోట్ల రూపాయల విలువైన విలాసవంతమైన అపార్ట్మెంట్లలో పెట్టుబడి పెట్టాడు.



## మందన్నా.. మజాకా!

### 40 మిలియన్ల ఫాలోవర్లు

టాకీస్: బ్లాక్ బస్టర్ మూవీ 'యానిమల్'లో తన అసాధరాణ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న బ్యూటీ రష్మిక మందన్న. రణబీర్ కపూర్‌తో కలిసి చేసిన ఈ చిత్రం బాక్సాఫీస్ కలెక్షన్లు దాటి దూసుకుపోతూ రికార్డులను బద్దలు కొడుతూనే ఉంది. ఈ అమ్మడు ఇన్ స్టాలో 40 మిలియన్ల ఫాలోవర్ల మైలు రాయిని దాటేసింది. ఈ సందర్భంగా రష్మిక కొన్నిచిత్రాలను షేర్ చేసింది. తన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. సొగసైన చోకర్, చిక్ పోనీటైల్ మరియు పింక్ లిప్‌స్టిక్‌తో ఆకర్షణీయమైన క్రీమ్-రంగు చీరలో క్యూట్ గా కనిపిస్తోంది ముద్దుగుమ్మ.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.